## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రాజారోగ్యానికి, పర్యావరణానికి పెను ప్రమాదం

### కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని





**గుంటూరు తూర్పు,మార్చి15,ప్రభాతవార్త :** పజారోగ్యానికి, పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని సంపూర్ణంగా నిషేధించడంలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిఎంసి ఆధ్వర్యంలో కాకాని రోడ్ వై జంక్షన్ దగ్గర జరిగిన జాతీయ రహదారి పరిశుభ్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎంఎల్ఏ నసీర్ అహ్మద్, ఏపిఐడిసి చైర్మన్ దేగల ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, జిఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారిందని, ప్రజలు, ప్రభుత్వం సంయుక్త కార్యాచరణ ద్వారానే దీనిని అడ్డుకోగలమన్నారు. స్వచ్ఛమైన భూగర్భ జలాలను కూడా ప్లాస్టిక్ భూతం కలుషితం చేస్తుందన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా తమ ప్రచార, సభల్లో ప్లాస్టిక్ వినియోగం నిషేధించుకొని ఆదర్శంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఇంటిలో, కమర్షియల్ సంస్థల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవడం, ప్రజారోగ్య కార్మికులు సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కి తరలించి, ప్రాసెస్ చేయడం ద్వారా గుంటూరు నగరాన్ని క్లీన్ నగరంగా తీర్చిదిద్దుకోవచ్చున్నారు. నగర కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 3 శనివారం ఒక థీమ్ తో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై ప్రజలకు అవగాహన కల్గించాలని నినాదం ఇచ్చారన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై ఇప్పటికే జిఎంసి ఏప్రిల్ 1 నుండి సంపూర్ణంగా అమలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. జాతీయ రహదారి వెంబడి ప్లాస్టిక్ వ్యర్ధాలను కూడా ప్రణాళికాబద్దంగా శుభ్రం చేస్తున్నామని తెలిపారు. నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టామన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యాన్సర్ వ్యాధికి కారకం అవుతుందని ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని, ప్లాస్టిక్ వినియోగం వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, విద్యార్ధులు ప్లాస్టిక్ ప్రమాదంపై అవగాహన కల్గి ఉండాలన్నారు. స్వచ్ఛతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. మొక్కల పెంపకం, పర్యావరణహిత వస్తువుల వినియోగంపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్ధులు, అధికారులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి, జాతీయ రహదారి వెంబడి వ్యర్ధాలను వారితో కలిసి శుభ్రం చేశారు. ఆటోనగర్ నుండి అగతవరప్పాడు డొంకను పరిశీలించి, గడ్డిపాడు రైల్వే గేటుకు ప్రత్యామ్నాయ రహదారిగా ఉంటుందని, రోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిఎంసి ఎస్ఈని ఆదేశించారు. అలాగే బొంగరాలబీడు కార్మిక శాఖ స్థలాన్ని పరిశీలించి, ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని, తదుపరి చర్యలపై అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రిహాన పఠాన్, ముప్పవరపు భారతి, పి.సమత, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, భాష్యం రామక్రిష్ణ, సిమ్స్ భరత్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త

## విద్యుత్తు ఘాతకానికి బత్తాయి తోట దగ్ధం



**విజయపురిసౌత్, మార్చి 15 ప్రభాతవార్త:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బత్తాయి తోట దగ్ధమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాచర్ల మండలం చింతలతండాకు చెందిన రైతు అంగోత్ మోతీలాల్ తన 4 ఎకరాల్లో 2018 నుంచి బత్తాయి తోట వేసి సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో మోటారు బోరు వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెలరేగి బత్తాయి తోటకు అంటుకున్నాయి. హుటాహుటీన స్థానికులతో కలిసి నీళ్ల చల్లి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే ఒక ఎకరా బత్తాయి తోట పూర్తిగా దగ్ధమైందని బాధితుడు మోతీలాల్‌నాయక్ తెలిపాడు. మూడు లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నాడు.

## స్వచ్ఛ మంగళగిరిలో ప్రజలు భాగస్వాములు కావాలి

### -ఎంటిఎంసీ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి లోకేష్








**గుంటూరు మార్చి 15,ప్రభాతవార్త :** స్వచ్ఛ మంగళగిరి ఉద్యమంలో నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్వరాణ్ధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్‌కు అధికారులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. తొలుత మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత స్టాల్స్ పరిశీలించారు. డ్రాయింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. స్వచ్ఛ మంగళగిరి పోస్టర్, బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అధి కారులు. నాయకులు, విద్యార్థులతో స్వచ్ఛ మంగళగిరి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గాన్ని స్వచ్ఛ మంగళగిరిగా మార్చాలన్న ఉదేశ్యంతో స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

**-ఏడాదిలోగా ఎంటిఎంసి ని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతాం**

స్వచ్ఛ మంగళగిరి ప్రత్యేక డ్రైవ్ ద్వారా 365రోజుల్లో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను దేశంలోనే చెత్తరహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. మంగళగిరిలో పార్కులు, చెరువులను అభివృద్ధి చేయడంతో పాటు పారిశుద్య కార్మికులకు అవసరమైన కిట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. నెలరోజుల్లో అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేకడ్రవ్ ద్వారా పారిశుద్ధ్యంపూ ఇంటింటికి అవగాహన కల్పించడం పాటు పారిశుద్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అందుకోసం అన్నిసచివాలయాలకు పారిశుద్య కిట్స్ అందజేయడంతోపాటు 70మంది అదనపు పారిశుద్య కార్మికులను తాత్కాలికంగా నియమించడం జరిగిందన్నా రు. కార్యక్రమంలో తెనాలి సబ్‌కలెక్టర్ సంజనా సింహా, ఎంటిఎంసి ఆలీంభాష, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మేయరు పదవికి కావటి రాజీనామా

### కూటమి ప్రభుత్వం ఎన్నో అవమానాలకు గురి చేసింది
### - మేయర్ కావట్టి శివ నాగ మనోహర్ నాయుడు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి15, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అవమానాలకు గురయ్యానని, కనీసం కార్పొరేషన్ అధికారులు తాను గుంటూరు నగరానికి ఒక ప్రథమ పౌరుడు ని అని మర్చిపోయి అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర మనోవేదనకు గురైన తాను మేయర్ పదవికి రాజీనామా చేస్తున్నానని శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. తన రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కు పంపించనున్నట్లు తెలిపారు. గుంటూరు కార్పొరేషన్ లో ఉద్యోగి



కొడుకునైన తాను అనేక దఫాలుగా కార్పొరేటర్ గా సేవలందించడం జరిగిందని, అలానే గుంటూరు మేయర్ గా నాలుగేళ్ల పాటు ఆ దేవుడి దయవల్ల, జగనన్న ఆశీస్సులతో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని మనోహర్ నాయుడు వెల్లడించారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని గుంటూరు నగరంలో కూడా అమలు చేస్తున్నారని, నయానో భయానో వైసిపి కార్పొరేటర్ లను బెదిరించటం, ప్రలోభాగాలుకు గురిచేయడం, మార్కెట్లో కూరగాయలనుకొన్నట్టు కొనడం వంటివి చేసి వారికి బలం లేదని తెలిసినా కూడా గతంలో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాలు కైవసం చేసుకున్నాను గొప్పలు చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. గుంటూరులో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారనే దానికి నిదర్శనం మేయర్ స్థానంలో ఉన్న తనపై రెండు కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను పది లక్షల పైగా జనాభా ఉన్న గుంటూరు నగరానికి ప్రథమ పౌరుడిని అనే విషయం మర్చిపోయి కూటమి నాయకుల అండ చూసుకొని కార్పొరేషన్ అధికారులు అడ్డగోలుగా ఎవరు ఇస్తున్నారని దానికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎప్పుడూ ఒకే పార్టీ అధికారంలో ఉండదు అనేది అధికారులు మర్చిపోయినట్టు ఉన్నారని, కనీసం మేయర్ అనే చైర్ కి విలువ ఇవ్వరని, ప్రోటోకాల్ పాటించకుండా అవమానాలకు గురి చేయటం గుంటూరు కార్పొరేషన్ చరిత్రలో, రాష్ట్రంలోని మిగతా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో చూసిన దాఖలాలు లేవని ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వంలోనే వెలుగు చూస్తున్నాయన్నారు. కూటమి కార్పొరేటర్లకు గుంటూరు కార్పొరేషన్ లో సంఖ్యా బలం లేనప్పటికీ స్టాండింగ్ కమిటీ దక్కించుకున్నామని అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారన్నారు. ముగ్గురు ఎమ్మెల్యేలు, కేంద్ర సహాయ మంత్రి వైఎస్ఆర్పి కార్పొరేటర్ల ఇళ్లకు వెళ్లి నయానో భయానో, ప్రలోభాలకు గురిచేసి, కొంతమందికి డబ్బు ఆశ చూపి మార్కెట్లో కూరగాయలు కొన్నట్టు కొనుగోలు చేసి గెలిచామని సంబరాలు చేసుకోవటం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. అదే పందాలు ఈనెల 18వ తేదీన మేయర్ సీటు తగ్గించుకుంటామని కొంతమంది టిడిపి కార్పొరేటర్లు తనకు ఫోన్ చేసి చెప్పారని, మేయర్ పదవి చేపట్టి నాలుగేళ్ల పూర్తవుతున్న తరుణంలో తనపై అవిశ్వాస తీర్మానం పెట్టి కూటమి ప్రభుత్వం తరపున మేయర్ సీటు దక్కించుకోవాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 17వ తేదీన స్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు శుక్రవారం సాయంత్రం తనకు సమాచారం పంపించారని, వాస్తవానికి స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా సమావేశం ఎప్పుడు నిర్వహించాలి అనేది నాకు హక్కు ఉందని, చట్టం మేయర్ కి ఆ అధికారాలు కల్పించిందని, అయితే తనకు తెలియకుండానే ఒక్కరోజు ముందు అధికారులు తనకు స్టాండింగ్ కమిటీ సమావేశం ఉందని సమాచారం ఇచ్చి వెళ్లిపోవడం మేయర్ అయిన తనకే కాకుండా మేయర్ సీటుకు ఉన్న గౌరవాన్ని అగౌరవించినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్టాండింగ్ కమిటీ సమావేశం పూర్తయిన మరుసటి రోజు అంటే ఈ నెల 18వ తేదీన మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని నిర్ణయించుకొని ఒక ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్యేలు, సహచర కార్పొరేటర్లు చర్చించుకుని కుట్రలు చేస్తున్నారని తనకు సమాచారం అందింది అన్నారు. అయితే తనకు ఎటువంటి నష్టం లేదని దేవుడు ఆశీర్వాదంతో, జగనన్న ఆశీస్సులతో నాలుగేళ్లగా గుంటూరు మేయర్ గా పదవి బాధ్యతలు చేపట్టి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. తాను మేయర్ పదవిని మాత్రమే వదులుకోవడానికి సిద్ధమని... జగనన్నను మాత్రం వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అందుకే వారు అవిశ్వాస తీర్మానం పెట్టే కంటే ముందే తన మేయర్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటిస్తున్నానని, రాజీనామా లేఖను జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇకపోతే గతంలో కౌన్సిల్ సమావేశం జరిగినప్పుడు కమిషనర్ బుడమేరు వాగు వరద బాధితుల సహాయార్థం కార్పొరేషన్ సొమ్ము కోట్ల రూపాయల ఖర్చు చేసినట్టు చెప్పిన లెక్కల్లో భారీ అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని సభ్యులు అడిగిన ప్రశ్నకు ఎక్కడ సమాధానం చెప్పాల్సి వస్తుందో, తమ అవినీతి అక్కడ బయట పడుతుందోనని అధికారులంతా కుమ్మక్కై అనేక అవమానాలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎటువంటి సమాధానం చెప్పకుండా ఈనెల 17న స్టాండింగ్ కమిటీ సమావేశం అంటూ శుక్రవారం తనకు సమాచారం పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అండ చూసుకొని అధికారులు మేయర్ అయిన తనకు ఎటువంటి విలువ ఇవ్వట్లేదని, కనీసం ప్రోటో కాల్ కూడా పాటించటం లేదని, ప్రతి చోట అవమానాలకు గురిచేస్తున్నారని, ఇన్ని అవమానాలకు గురై ఈ పదవిలో కొనసాగటం తనకు అవసరమా అని భావించి ఈ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్టు మనోహర్ నాయుడు తెలిపారు.

## స్వచ్ఛ సేవలో పాల్గొన్న పల్నాడుజిల్లా కలెక్టరు

**రాజుపాలెం, మార్చి 15 ప్రభాతవార్త :** అందరి భాగస్వామ్యంతోనే గ్రామాన్ని పరిశుభ్రంగా తయారు చేసుకోవడం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. శనివారం నెమలిపురి గ్రామంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.



ముందుగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అనంతరం అధికారులతో కలిసి వ్యర్థాలను ఊడ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఇంటిలో తడి, పొడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ కార్మికులకు అందించాలన్నారు. వీధులను పరిశుభ్రంగా ఉంచడం పంచాయితీ బాధ్యత అని తెలిపారు. గ్రామంలోని క్లాప్ మిత్రాలకు కలెక్టర్ అరుణ్‌బాబు జనపనారతో తయారు చేసిన సంచులను అందజేశారు. సబ్బులు, సోపులు, కొబ్బరినూనె తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దుర్గేశ్వరరావు, ఎంపిడిఓ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

### -ద్వితీయ ఇంటర్‌కు 28 901మంది విద్యార్థులు హాజరు

**గుంటూరు విద్య, మార్చి 15, ప్రభాతవార్త :** జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలకు 29405మందికి గాను 28901మంది హాజరయ్యారు. 503మంది గైరా హాజరయ్యారు. జనరల్‌కోర్సులకు 28854 మందికిగాను 28440మంది హాజరయ్యారు. 413మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 551మందికి గాను 461మంది హాజరయ్యారు. 90మంది గైర్హాజరయ్యారు. మొత్తంగా అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎక్కడా కూడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆర్ఐఓ జీకె జుబేర్ తెలిపారు.

## సభ్యులు లేక సభ వాయిదా

**గుంటూరు, మార్చి 15, ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరగాల్సి ఉండగా సభ్యుల కోరం లేకపోవడం వల్ల సమావేశాన్ని ప్రారంభించి మరల తగిన సభ్యుల కోరం లేకపోవడంతో సభను వాయిదా వేసి తదుపరి సమావేశం నిర్వహించే తేదీని



అజెండా చర్చ జరగకుండానే జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా వాయిదా వేశారు. శనివారంమధ్యాహ్నం 2.30గంటలకు జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశాన్ని జెడ్పి చైర్‌పర్సన్ ప్రారంభించి సభ్యుల కోరం లేకపోవడంతో గంట సేపు వాయిదా వేశారు. తర్వాత 3.45గంటలకు తెలియజేస్తామన్నారు. సమావేశంలో బాపట్ల జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్, పల్నాడు జిల్లా సంయుక్త కల్కెక్టర్ జి.సూరజ్ ధనుంజయ్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్‌కె ఖాజావలి, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో వి.జ్యోతిబసు, ఉమ్మడి గుంటూరు జిల్లాల జెడ్పిటీసీలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లోను పనిచేయనున్న జిఎంసి క్యాష్ కౌంటర్లు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి15, ప్రభాతవార్త :** ఆస్తి పన్ను, బకాయిలను చెల్లించుటకు నెలాఖరు వరకే గడువు ఉన్నందున పన్ను చెల్లింపుదార్లకు వీలుగా ఆదివారం శెలవు రోజైనా కూడా క్యాష్ కౌంటర్లు యధావిధిగా పనిచేస్తాయని పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర ప్రజలు ఈ నెలాఖరులోపు 202425 సంవత్సరము ఆస్తి పన్ను, బకాయిలను, ఖాళీ స్థల పన్నులు, నీటి పన్నులు పూర్తిగా చెల్లించాలని తెలిపారు. ఏప్రిల్ 1 నుండి పన్ను పై వడ్డీ యధావిధిగా ఉంటుందన్నారు. పన్నులు చెల్లింపునకు నెలాఖరు వరకే గడువు ఉన్నందున ఈ నెల 16 న శెలవు రోజైనా ఆదివారం జిఎంసి ప్రధాన కార్యాలయం, సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్ల యందు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, నీటి మీటర్ చార్జీలు, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్ను చెల్లించని మొండి బకాయిదార్లకు ఆస్తుల సీజ్ కు చేయడానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో ఏపి ఉపలోకాయుక్త న్యాయమూర్తి ప్రత్యేక పూజలు

**పెదకాకాని, మార్చి15, ప్రభాతవార్త:** పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ ఉపలోకాయుక్త న్యాయమూర్తి పి.రజని దంపతులు శనివారము ఉదయం దేవస్థానమునకు విచ్చేసి నారు. ఆలయ ఉపకమీషనర్‌గోగినేని లీలాకుమార్ ఆలయ అర్చక స్వాములు, వేదపండితుల వేద మంత్రోఛ్ఛారణలనడుమ మేళతాళ ములతో సాదర స్వాగతము పలికి నారు. ఆలయ ప్రదక్షణ అనంతరము శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అభిషే కములు, కుంకుమ పూజలలో న్యాయమూర్తి పి.రజని దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశీర్వచనము తర్వాత న్యాయమూర్తి పి.రజని దంపతులకు శ్రీస్వామివారి చిత్రపటము, స్వామివారి ప్రసాదములను ఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ అందజేసినారు.




## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

**మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో శనివారం కూరగాయాల మార్కెట్‌లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కెట్లో ఉన్న వ్యర్థాలను అధికారులతో కలిసి, చీపురుతో శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యం బాగుంటుందని వ్యాపారులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం అటవీశాఖ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మందులు,





కొరతగా ఉన్న వైద్యపరికరాల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాచర్ల అటవీశాఖ కార్యాలయంలో వ్యర్థాలు, అపరిశుభ్రతపై ఫారెస్ట్ రేంజి అధికారి విజయలక్ష్మిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. పచ్చదనం ఉండాల్సిన చోట అపరిశుభ్రత ఉంటే ఎలా అని ప్రశ్నించారు. పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల తహశీల్దారు బి.కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, మున్సిపల్ చైర్మన్ పోలూరు నరసింహారావు, జూలకంటి అక్కిరెడ్డి, వజ్రనాయక్, మున్సిపల్ అధికారులు, పట్టణ ఎస్సై సంధ్యారాణి, వెల్దుర్తి ఎస్సై సమందర్‌వలి, పట్టణ తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా హరిహరసుతుడు అయ్యప్పస్వామి రథోత్సవం

మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్త: మాచర్ల పట్టణంలోని స్థానిక శ్రీశైలం రోడ్డులో గల హరిహర పుత్ర అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు బత్తినపాటి ఉమామహేశ్వరశర్మ మాట్లాడుతూ తెల్లవారుజామున నుంచి స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శన మిచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్న దానం నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని రథంపై పురవీధుల్లో ఊరేగించారు.

**ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ ఎస్ఆర్ నగర్ విష్ణుక్లాసిక్ అపార్టుమెంట్స్ మధురానగర్ డోర్‌నెం.8-3-224, వి.సి/404ఎఫ్-80 కాపురస్తురాలు మాదినేని ప్రశాంతకుమార్ గారి భార్య పద్మజ గారికి చెందిన ద.నెం. 2548/2014 రుగా రిజిస్టర్ కాబడిన చింతలపూడి గ్రామం దాఖలా డి.నెం.271/2 రు మింజుమలె య.0.41 సెంట్లు మెట్ట భూమికి చెందిన ఒరిజినల్ దస్తావేజులు తీసుకొని 8/3/2025న పొన్నూరు మండలం వల్లభరావుపాలెం గ్రామంలో ఆటో కొరకు బస్టాండ్‌లో నిలబడగా కవరు పోయినది. దొరికిన వారు ఈ క్రింది నెం. సంప్ర: 9490307552.

# ఏప్రిల్ 1నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం : కమిషనరు



**గుంటూరు కార్పొరేషన్,మార్చి15,ప్రభాతవార్త :** గుంటూరు నగరంలో ఏప్రిల్ 1వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంపూర్ణ నిషేధం అమలు చేస్తామని, నగర ప్రజలు, వ్యాపార సంస్థలు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు సహక రించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ కోరారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ గల్లా మాధవి , నూతనంగా ఎన్నికైన ఎంఎల్ సి ఆలపాటి రాజేంద్రప్రసాద్ లతో కలిసి స్థానిక జెసిసి కాలేజి నుండి గుజ్జనగుండ్ల జంక్షన్ వరకు విద్యార్ధులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రజారోగ్యానికి ప్రమాదమని, ఏప్రిల్ 1 నుండి గుంటూరు నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించిన, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలకు, వ్యాపార, వాణిజ్య సంస్థలకు ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే ప్రమాదాలపై అవగాహన కల్గిస్తామన్నారు. ప్లాస్టిక్ కి ప్రత్యామ్నాయంగా గుడ్డ, జ్యూట్ సంచులను వినియోగించవచ్చని తెలిపారు. రానున్న కాలంలో ప్లాస్టిక్ నిషేదంపై జిఎంసి చేపట్టే కార్యాచరణకు నగర ప్రజలు సహకరించాలని కోరారు.పశ్చిమ ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రజలు, అధికారుల సమిష్టి కృషితోనే ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం సాధ్యమవుతుందన్నారు. ప్రజలు కూడా తమ రోజువారీ జీవనంలో ప్లాస్టిక్ సంచులను, వస్తువులను వినియోగించకుండా ఉండాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఖాళీ స్థలాల్లో, కాల్వల్లో వ్యర్ధాలు వేయకూడదన్నారు.ర్యాలీని తొలుత ఎంఎల్ఏ, ఎంఎల్ సి జెండా ఊపి ప్రారంభించి, అనంతరం గుజ్జనగుండ్ల జంక్షన్ వద్ద స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి, స్తంభాల గరువు రిజర్వాయర్ పరిసరాల్లో వ్యర్ధాలు, పిచ్చి మొక్కల తొలగింపు, లక్ష్మీపురం సీతారామయ్య స్కూల్ పక్కన పీకల వాగులో పూడికతీత పనులను చేపట్టారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు వి.శ్రీరామ్ ప్రసాద్, మానం పద్మశ్రీ, ఈ.వరప్రసాద్, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఉపా సెల్ పిఓ రామారావు, ఎస్ఎస్ సోమశేఖర్, చైతన్య కాలేజి ఏజిఎం దుర్గా ప్రసాద్, జెకెసి కాలేజి ప్రిన్సిపాల్ గోపీ చంద్, తదితరులు పాల్గొన్నారు.

## 17నుండి ఏపి ఓపెన్ స్కూల్ టెన్త్ పరీక్షలు ప్రారంభం

### -ఏపి ఓపెన్ స్కూల్ సంచాలకులు ఆర్ నరసింహారావు

**గుంటూరు విద్య,మార్చి 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఎస్ఎస్సి (ఏపిఓఎస్ఎస్) పబ్లిక్ పరీక్షలు మార్చి 17నుంచి 28వ తేదివరకు నిర్వహించబడ తాయని ఏపి ఓపెన్‌స్కూల్ సంచాలకులు ఆర్ నరసింహారావు తెలియజేశారు.ఉదయం 9.30నుండి మధ్యాహ్నం 12.30గంటలవరకు రెగ్యూలర్ ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు మార్చి -2025తోపాటు అవేరోజుల్లో అదే సమయంలో జరుగుతాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 471పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా 14218 మంది స్త్రీలు,16116మంది పురుషులు మొత్తం 30334 అభ్యాసకులు పరీక్షలకు హాజరవుతునా న్నరు.జిల్లా యంత్రాంగం,రెవెన్యూ, ఆర్టీసీ,వైద్య ఆరోగ్య అధికారులు సమన్వయంతో పరీక్షల నిర్వ హణకు కావలసిన పటిష్టమైన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సార్వత్రిక విద్యాపీఠం అభ్యాసకులు ఏలాంటి అనుచిత పద్దతులకు పాల్పడకుండా పరీక్షలు రాసి విజయం సాధించగలరని ఏపి ఓపెన్ స్కూల్ సంచాలకులు ఆర్ నరసింహారావు పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కొసం కృషిచేద్దాం

**యడ్లపాడు, మార్చి 15, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని ప్లాస్టిక్ హాని కలుగ జేస్తుందని, ప్లాస్టిక్ సంచులు వాడకాన్ని నిషేదించి, కాగితం, గుడ్డ సంచులు వాడి పర్యావరణానికి మేలు చేకూర్చాలని, ప్లాస్టిక్ పాత్రలలో అహారం తినడం మానేయాలని, ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడంలో ప్రజలందరూ భాగస్వాములవ్వాలని డిపివో విజయభాస్కరరెడ్డి, మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం కోరారు.



ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా యడ్లపాడు గ్రామంలో నిర్వహించుతున్న కార్యక్రమంలో డిపివో విజయభాస్కరరెడ్డి పాల్గొని గ్రామంలో పర్యటించి సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న చెత్తను తొలగించాలని అదేశించారు. వెంటనే పంచాయితీ సిబ్బంది యంత్రాల సహాయంతో చెత్తను తొలగించారు. అధికారులకు తగుసూచనలు, సలహాలను అందజేసారు. అదేవిధంగా ఉన్నవ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బాలసుబ్రమణ్యం పాల్గొని గ్రామస్దులకు, పంచాయితీ సిబ్బందికి ప్లాస్టిక్ నివారణలో భాగంగా తీసుకోవల్సిన విషయాలపై అవగాహన కలుగ జేసారు. కార్యక్రమంలో ఎంపీడివో హేమలతాదేవి, ఈవోపిఅర్‌డి షేక్ జాకీర్ హుసేన్, పంచాయితీ కార్యదర్శి శశికళ అయా పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహపూర్వకమైన విధానాల ద్వారానే వివాదాలు పరిష్కరించుకోవాలి

### -హైకోర్టు న్యాయమూర్తి చీమలపాటి రవి

**గుంటూరు,మార్చి 15,ప్రభాతవార్త :** కోర్టు గుమ్మం తొక్కకుండానే ప్రత్యామ్నాయ విధనాల ద్వారా వివాదాల పరిష్కారంతో పాటు సత్వర



న్యాయం పొందవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు గౌరవ న్యాయమూర్తి చీమల పాటి రవి అన్నారు. శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ప్రొఫెసర్ బి.బాలమోహన్‌దాస్ సెమినార్ హాల్లో "ఏషియన్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అర్బిట్రేషన్ అండ్ మీడియేషన్" సంస్థతో ఆచార్య నాగార్జున విశ వ్వవిద్యాలయం ,డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ సంయుక్తంగా నిర్వహించిన ఒక్కరోజు కార్యశిబిరానికి చీమలపాటి రవి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్షిదార లందరూ వీలైనంత వరకు స్నేహపూర్వకమైన విధానాల ద్వారా ముఖ్యంగా చట్టప్రకారమైన అర్బిట్రేషన్ అనగా మధ్యవర్తిత్వపు పద్దతిలో కోర్టువెలుపల వివాదాలను పరిష్కరించుకుంటే మెరుగైన ఫలితాలు ఉంతాయని సూచించారు. గతంలో ప్రజల్లో నిజాయితీ,సోదర భావాలు ఉండడం కారణంగా గ్రామపెద్దల తీర్పులతో వివాదాలు సత్వరమే పరిస్కారం అయ్యేవన్న సంగతిని గుర్తుచేశారు.ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా పరిష్కారం కానీ కేసులు సంఖ్య ఐదు కోట్లను దాటిపోవడం మనందరినీ భయభ్రాంతులకు గురిచేసే విషయంగా చెప్పుకొచ్చారు.ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధం రావు మాట్లాడుతూ తమ తాతాల కాలంలో రచ్చబండ విధానంలో ముత్తాత మరియు తాత ఆ గ్రామస్తుల వివాదాలను పరిష్కరిస్తుంటే తద్వారా తన కుటుంబానికి దక్కిన కీర్తిని అనుభవిస్తూ తాము చాలా గర్వించేవామని వివరించారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్న షీలామణి ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ జి.సింహాచలం గౌరవాతిధి సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది ఆర్.శాంతన కృష్ణన్,డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్,జయ శ్రీ లు మాట్లాడారు.ఈ సందర్భంలో కో-ఫౌండర్ డాక్టర్ సూర్యరాజు.కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది వర్సిటీ లీగల్ అడ్వైజర్ నర్రా శ్రీనివాసు,విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.వెంకటరమణ,డాక్టర్ నూతక్కి సతీష్,డాక్టర్ ఎస్.చంద్రశేఖర్,డాక్టర్ ఘంటా సతీష్‌కుమార్ ,డాక్టర్ జ్యోతి సంపూర్ణ,బివి చెన్నారావు, పరుచూరు కుమారి,ఆంగ్ల అధ్యాపకులు,సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ అభిలాష్ గోపినాథన్,ఇందిరా ప్రియదర్శిని లా కాలేజ్ ప్రిన్సిపాల్ నటరాజ్,వర్సిటీ,అనుబంధ కళాశాలల న్యాయ విద్యార్థిని,విద్యార్థులు,వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వేదమంత్రాల నడుమ శ్రీవల్లీ,దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం



**గుంటూరు కల్చరల్,మార్చి 15,ప్రభాతవార్త :** స్థానిక అరండల్‌పేట 4/2లైన్‌లోని శ్రీఅష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ శర్మ,ధర్మకర్తమర్రిపాటి పార్ధసారధి ఆధ్వర్యంలో జరుగుతున్న 30వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వార్ల కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం కళ్యాణమూర్తులకు వివిధ రకాల పుష్పాలు,సుగంధద్రవ్యాలతో కనుల పండువగా అభిషేకార్చన చేశారు.తొలుత గోపూజ,గణపతి పూజతోప్రారంభించి దంపతులచే పుణ్యాహవచనం, మండపారాధన, ప్రవరలు,మహాసంకల్పంతో మంత్రార్ధలను వివరిస్తూ శ్రీవల్లి,దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం నిర్వహించారు.హారతి,మంత్రపుష్పం అనంతరం కళా ్యణంలో పాల్గొన్న దంపతులకు, భక్తులకు తీర్ధప్రసాద వితరణ,అన్నప్రసాద వితరణ జరిగింది.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజూ సాయంత్రం కుంకుమార్చనలు,పారాయణాలు విశేషంగా జరుగుతాయన్నారు.హంపీ పీఠాధీశ్వరులు శ్రీ విదా ్యరణ్యభారతి స్వామి కార ్యక్రమాల్లో పాల్గొని దంపతులకు,భక్తులకు పసుపు,కుంకుమలను అందించి అనుగ్రహభాషణతో ఆశీర్వదించారు.

## ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లను త్వరితగతిన విడుదల చేయాలి



**గుంటూరు విద్య,మార్చి 15,ప్రభాతవార్త :** ఎస్సీల అభివృద్ధి అభ్యున్నతి కోసం ఎస్సీల్లో అనేకమంది పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతోప వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తూ వారు చేస్తున్న వ్యాపారాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు సంబంధించి అనుమతులను త్వరితగతిన విడుదల చేయాలని స వ్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసుబాబు మాదిగ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇటీవల నూతన గృహాలు నిర్మించుకునే ఎస్సీ,ఎస్టీ,బిసి లబ్దిదారులకు ప్రభుత్వం అదనంసాయం అందించడం పట్ల ఏసుబాబు మాదిగ హర్షం వ్యక్తం చేస్తూ ఇది చాలా మంచి నిర్ణయమని దీని ద్వారా ఎస్సీలకు నూతన గృహాలు నిర్మించుకునేందుకు ఆర్థికంగా కొంత చేయూతను అందించినట్లు అవుతుందన్నారు.అదేవిధంగా జీరో వడ్డీపై లబ్దిదారులకు కొంతమేర రుణాన్నికూడా అందించేందుకు రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గదని తెలిపారు.

# నాణ్యమైన వస్తువుల కొనుగోలు వినియోగదారుని హక్కు

### -హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు కరిముల్లా




**పిడుగురాళ్ల, మార్చి 15 ప్రభాతవార్తః** నాణ్యమైన వస్తువుల కొనుగోలు వినియోగ దారుని హక్కు అని హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా అన్నారు. శనివారం పట్టణంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కరిముల్లా మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ వినయోగదారులేనని, మనం కొనుగోలు చేసిన ప్రతి వస్తువు నాణ్యతను పరిశీలించాలని, నాణ్యత సక్రమంగా లేకుంటే వినియోగదారుల సంఘానికి తెలియజేయాలన్నారు. కొనుగోలు చేసి ప్రతి వస్తువు నాణ్యత కలిగి ఉండాలని డ్వాక్రా మహిళలకు సూచించారు. అనంతరం 25వ వార్డులో ర్యాలీ జరిపారు.

# ఉచిత మంచినీటి పంపిణీ



**పిడుగురాళ్ల, మార్చి 15 ప్రభాతవార్తః** దేవరంపాడు నేతి వెంకన్న కొండపై మూడో శనివారం తిరునాళ్ల సందర్భంగా పిడుగురాళ్ల శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యాన భక్తులకు ఉచిత శుద్ధ నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గత 14 యేళ్లగా నిర్విరామంగా ప్రతి మూడు, నాలుగు శనివారాలు తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచితంగా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా జనసేన మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ పాల్గొని భక్తులకు మంచిరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు గుర్రం రామకోటేశ్వరరావు, పిడుగురాళ్ల పట్టణ టూవీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు తిప్పనబోయిన వెంకట్రావు, బేతంచర్ల కొండా మేస్త్రి, రోళ్ల శ్రీనివాసరావు, కూరాకుల నరసింహారావు, బత్తుల కేశవ్, బేతంచర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ గోపికృష్ణ కుటుంబానికి ఆర్థిక సహాయం

**నరసరావుపేట క్రైం, మార్చి 15 ప్రభాతవార్త :** బొల్లాపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ తన సొంత చెల్లి కృష్ణవేణి చేతిలో గత ఏడాది డిసెంబర్ 16న హత్యకు గురైన గోపికృష్ణ కుటుంబానికి శనివారం జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆర్థిక



సహాయం అందజేశారు. 2013 బ్యాచ్‌కు చెందిన గోపికృష్ణ కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ.లక్షా 35 వేలను గోపికృష్ణ భార్య హిమబిందుకు అందించారు. పోలీస్‌శాఖ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మరో రూ.లక్ష చెక్కును అందించారు. వారికి శాఖాపరంగా రావాల్సిన ప్రయోజనాలను కల్పిస్తామని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జె.వి. సంతోష్, అసోసియేషన్ అధ్యక్షులు మాణిక్యాల రావు, శ్రీనివాస్, వల్లభరావు పాల్గొన్నారు.

**జిల్లా కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం:** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర నిర్వహించారు. అదే విధంగా జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లను శుభ్రం చేయడంతో పాటు ఆవరణలో వ్యర్థాలను, పిచ్చిమొక్కలను తొలగించారు. ప్రతి 3వ శనివారం ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

# డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

**నరసరావుపేట క్రైం, మార్చి 15 ప్రభాతవార్త :** వన్‌టౌన్ పరిధిలో శనివారం డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టౌన్‌సి.ఐ. ఎం.విజయ్ చరణ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను తెలియజేశారు. చట్ట పరమైన పరిణామాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్య



మని తెలిపారు. డ్రగ్స్ సరఫరా దారులపై, వినియోగదారులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పల్నాడు జిల్లా పోలీస్ విభాగం డ్రగ్స్ సమస్యను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టిందన్నారు. పోలీసుల హెల్ప్‌లైన్ 100, 1972 కు సమాచారం అందించాలని సి.ఐ. విజయ్‌చరణ్ కోరారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు మేలు జరిగేందుకు గ్రామసభలు

### -ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

**పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త:** గ్రామస్తులకు మేలు జరిగే అంశాలను అమలు చేసేందుకే కూట మి ప్రభుత్వం విలీన గ్రామాల్లో గ్రామ సభలు




నిర్వహిస్తుందని, ఈ సభల ద్వారా ప్రజలు వారి అభిప్రాయాలను తెలియజేవచ్చని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు కోరారు. మండల పరిధిలోని కట్టెంపూడి గ్రామంలో శనివారం గ్రామ సభ నిర్వహించారు. పొన్నూరు మునిసిపాలిటీలో కట్టెంపూడి గ్రామాన్ని కలుపుతూ తీసుకున్న నిర్ణయానికి సంబంధించి గ్రామస్తుల అభిప్రాయా న్ని సేకరించారు. గ్రామస్తులు విలీనానికి అను కూలంగానైనా, ప్రతి కూలంగానైనా మీ అభి ప్రాయాలను తెలియజేయవచ్చన్నారు. గ్రామ సభకు హాజరైన పలువురు ప్రజలు సంతకాలను చేసి వారి అభిప్రాయాలను తెలిపారు. ఈ కార క్రమంలో ఈఓపిఆర్డీ కామరాజుగడ్డ సాయి మల్లికార్జునరావు, పంచాయితీ కార్యదర్శి సాయి నవీన్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ జంగా సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

**వైకాపా పాలన వల్లే గ్రామం వెనుకబడింది: యక్కటి పద్మారావు**

గత వైకాపా నాయకులు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలవల్లే తమ కట్టెంపూడి గ్రామం పూర్తిగా వెనుకబడిందని గ్రామానికి చెందిన నాయకుడు యక్కటి పద్మారావు అన్నారు. కట్టెంపూడి గ్రామాన్ని మునిసిపాలిటీలో కలిపే సందర్భంలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఏసీ గదుల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్ణయాలు తీసుకొని మాగ్రామాన్ని అంధకారంలోకి నెట్టార న్నారు. ఆనాటి వైకాపా పాలకులు తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తాము కోర్టును ఆశ్రయించామని, కోర్టులో తమకు న్యాయం జరిగిందన్నారు. తమ గ్రామం పంచాయితీగానే ఉండాలని మా గ్రామస్తులంతా కోరుకొంటున్నార న్నారు. వైకాపా తీసుకున్న అనాలోచిత నిర్ణయంతో తమ గ్రామానికి ప్రతి సంవత్సరం విడుదలయ్యే ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయా యన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విలీనగ్రామం అయిన కట్టెంపూడిపై ప్రజల అభిప్రాయాన్ని తీసుకొని, ప్రజల అభిప్రాయానికి అనుగుణంగా నడుచుకోవడం శుభపరిణామ మన్నారు.

# విద్యావంతులు ప్రజల్లో అవగాహన కల్పించాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలుల్లో అవగాహన కల్పించేందుకు విద్యావంతులు, విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. నిడుబ్రోలు పిబిఎన్ కళాశాల ఆధ్వర్యంలో తయారు చేసిన గుడ్డ సంచులను ఎమ్మెల్యే నరేంద్రకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లను నిషేధించడంతోపాటు గుడ్డ సంచులను తయారు చేయించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసి వారిలో చైతన్యం తెచ్చే విధంగా ఆలోచన చేయాలని కోరారు. పిబిఎన్ కళాశాల యాజమాన్యం గుడ్డ సంచులను తయారు చేయించి పంపిణీ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నన్నపనేని శివకుమారి, ఆరె ప్రసాద్, పఠాన్ అహ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

# విద్యార్థుల ర్యాలీ



**పెదకూరపాడు, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలోని సెయింట్‌ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్ధుల ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, సిస్టర్ వెళంగిణి జ్యోతి మాట్లాడారు. ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి రోజూ పాఠశాలల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర అంశంపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రభావాలను తెలియజేశారు. ప్లాస్టిక్ కాలుష్యం వలన కలిగే ఇబ్బందులను తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 17వ తేది నుండి పది పరీక్షలు ప్రారంభం

**యడ్లపాడు, మార్చి 15, ప్రభాతవార్త :** ఈ నెల 17వ తేది నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని మండల విద్యాశాఖాధికారిణి ఒన్ నాగరత్నం తెలిపారు. ఇందులో బాగంగా యడ్లపాడు పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల నుండి పరీక్షలకు 418మంది విద్యార్థులు హాజరు కానున్నారని, వీరికి యడ్లపాడు గ్రామంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం, సెయింట్ అన్స్ హైస్కూల్, జెడ్పీ పాఠశాలలో పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రశ్నా పత్రాలు స్దానిక పోలీస్ స్టేషన్‌లో భద్రపర్చటం జరిగిందన్నారు. మండల పరిధిలో ఉన్న ఉన్నత పాఠశాలల నుండి హాజరు కానున్న విద్యార్దులు జెడ్పీ హెచ్ సందెపూడి 15, జెడ్పీ హెచ్ కారుచోల 17, జెడ్పీహెచ్ లింగారావుపాలెం 47, ఎపిఎస్‌డబ్లూస్‌ఆర్ఎస్ వంకాయలపాడు 65, జెడ్పీహెచ్ వంకాయలపాడు 29, జెడ్పీహెచ్ ఉన్నవ 103, జెడ్పీహెచ్ఎస్ తిమ్మాపురం 27, ఎల్ఎహెచ్ యడ్లపాడు 15, జెడ్పీహెచ్ఎస్ యడ్లపాడు 37, జెడ్పీహెచ్ఎస్ జగ్గాపురం 27, జెడ్పీహెచ్ఎస్ సొలస 36 మంది విద్యార్దులు పరీక్షలకు హాజరు కానున్నారని, అయా పరీక్షా కే ంద్రాలకు జంబ్లింగ్ పద్దతిలో విద్యార్దులను కేటాయించటం జరగుతుందన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



**వినుకొండ,మార్చి15,ప్రభాతవార్త:** మానవ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని 5వ వార్డు విద్యానగర్ నందు గల గిరిజన బాలికల హాస్టల్‌లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు, సెక్రటరీ భవాని శంకర్, కౌన్సిలర్ అంజలీదేవి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇస్మాయిల్ ప్రిన్సిపాల్ సరస్వతీ తదితరులు పాల్గొన్నారు. విదా ్యర్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలన్నారు. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు.

# నరగాయపాలెంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర



**వినుకొండ,మార్చి15,ప్రభాతవార్త:** మండలంలోని నరగాయపాలెం గ్రామంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛంధ్ర కార్య క్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కందుల శ్రీరాములు, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి పరసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలువల్లో పూడిక తీత, చెత్తకుప్పలు తొలగింపు, పిచ్చిమొక్కలు తొలగించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**నూజెండ్ల,మార్చి15,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పెషల్ డిప్యూటి కలెక్టర్ వరదా సుబ్బారావు అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీల్లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వరదా సుబ్బారావు, తహశీల్దార్ రమేష్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పర్యావరణంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పార్కును సందర్శించి పార్క్‌లో ఉన్న ప్లాస్టిక్ కవర్లను తొలగించడం జరిగింది. దుకాణందారులకు ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని లేదంటే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బాల వెంకటేశ్వర్లు, ఆర్.ఐ లక్ష్మీనారాయణ, సర్పంచ్ వీర్ల వెంకటస్వామి, ఎంఈవో రవిచంద్ర, ఏపీవో ఆంజనేయరాజు, ఇంచార్జి హెచ్ఎం వంటేరు శ్రీనివాసరావు, స్వచ్ఛ భారత్ కో ఆర్డినేటర్ సుబ్బరామయ్య, పంచాయతీ కార్యదర్శులు చిట్టిబాబు, లాలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు ఎంతో మేలు

**వినుకొండ,మార్చి15,ప్రభాతవార్త:** పాడి పరిశ్రమ అభివృద్ధితో రైతులకు మేలు



చేకూరుతుందని ఏపీ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ టి. దామోదర్‌నాయుడు అన్నారు. శనివారం స్థానిక పశువైద్యశాల ఆయన ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందితో సమీక్షా,సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, పశు గణాంకాల వివరాలు, పశు భీమా ప్రగతి తదితర కార్యక్రమాలు చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులకు అర్ధమయ్యేలా వివరించాలని ఆయన సిబ ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ కె. కాంతారావు, స్థానిక పశువైద్యాధికారి సరోజాదేవి, మండల పశువైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

**వినుకొండ,మార్చి15,ప్రభాతవార్త:** మండలం లోని నరగాయపాలెం రైతు సేవా కేంద్రం నందు



రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి జి. వరలక్ష్మి భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులను అవసరం మేరకు మాత్రమే వాడాలని చెప్పారు. తద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి రాబట్టవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి భార్గవి, రైతు సోదరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పేరుతో దళితులను విభజించవద్దు : మాలమహానాడు

**నరసరావుపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను విభజించవద్దని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్‌పాల్ శనివారం స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ కోరారు. రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ ఫలాలను విభజించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు లేదన్నారు. దళితులను విభజిస్తే కూటమి ప్రభుత్వానికి ఓటమి తప్పదన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం యంపారికల్ డే టా లేకుండా విభజించే అవకాశం ఉండదన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

## విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, మార్చి 15,ప్రభాతవార్త :** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని,ప్రజలు తనపై బాధ్యత పెట్టారని, అందరం కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందా మని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఆల్పా టీ స్టాల్‌వద్ద పారిశుద్ధ్య కార్మికులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా నిద్రపోయే సమయానికి పారిశుద్ధ్యం నిర్వహణలో గడిచిన 10నెలల్లో మంగళగిరిలో మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజల్లో కూడా చైతన్యం తీసుకొచ్చి రోడ్లపై చెత్తవేయకుండా చూడాలి పారిశుద్ధ్యం,స్వచ్ఛతలో దేశంలోని అన్ని కార్పొరేషన్లలో మంగళగిరిని నెం.1గా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.ఇందుకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా సహకరించాలి.ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని వారిని కూడా భాగస్వామ్యం చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన పారిశుద్ధ్యం నిర్వహణకు అవసరమైన సామాగ్రిని కూడా రూ.90లక్షలు వెచ్చించి అందుబాటులో ఉంచాం.



**-పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.**

ముఖాముఖిలో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు.రాజధాని ప్రాంతం కావడంతో జనాభా పెరిగిందని,కార్మికుల సంఖ్య పెంచాలని కోరారు.వాహనాల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తిచేశారు.కార్మికులు,వాహనాల సంఖ్య పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు.ప్రభుత్వ పథకాలు అందడం లేదని పలువురు కార్మికులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.దీనిపై మంత్రి స్పందిస్తూ గతంలో ఆప్కాస్ ద్వారా గందరగోళం సృష్టించారని,ఇప్పుడు కార్పొరేషన్‌లో విలీనంతో సమస్యఉండదని,ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మహిళా పారిశుద్ధ్య కార్మికులకు మరుగుదొడ్ల సౌకర్యం,కార్మికులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని,ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మించాలని,ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు.మంగళగిరిలో మొదటి విడతలో 6మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని,భూగర్భ డ్రైనేజీ,అండర్‌వాటర్ పైప్ లైన్ నిర్మిస్తామని,జూన్ నాటికి పనులు ప్రారంభించి ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.భూగర్భ గ్యాస్ పవర్ కూడా అందిస్తాం,పారిశుద్యం నిర్వహణను స్ట్రీమ్‌లైన్ చేస్తామన్నారు.

**ఇళ్ళు లేని వారికి ఇళ్ళు నిర్మించి ఇస్తాం :** మంగళగిరిలో త్వరలో పట్టాలు పంపిణీ చేస్తాం…11వేల మందిని అర్హులుగా గుర్తించాం.ఇళ్ల పట్టాలు అందించిన తర్వాత ఇల్లు లేనివారికి ఇళ్ళు నిర్మించి ఇస్తాం.టిడ్కో ఇళ్ళ సముదాయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం.కమ్యూనిటీ భవనాలు,పార్కులు,చెరువులు అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ సంజీవని ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు వైద్యం అందిస్తాం..ఆవులు, శునకాలు,పందుల సమస్యను పరిష్కరిస్తాం,వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం.అన్ని రంగాల్లో మంగళగిరిని నెం.1 గా తీర్చిదిద్దుతాం.గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీతో గెలిపించారు.ప్రజలు నాపై బాధ్యత పెట్టారు.అందరూ కలసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందాం.స్వర్ణకారులకు అండగా ఉంటాం.అమరావతి నిర్మాణ పనులు ఏప్రిల్ నుండి మొదలుపెడతాం. గంజాయి నియంత్రణకు యుద్ధమే చేస్తున్నామని చెప్పారు.6నెలలకు ఒకసారి సమావేశమై మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని భరోసా ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను మంత్రి లోకేష్ సత్కరించారు. అందరితో కలసి ఫోటోలు దిగారు.సామాన్యుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త:** పేద ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా ఆసుపత్రి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశించారు. నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిని శనివారం ఆయన సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారి డాక్టర్ పిరోజ్‌ఖాన్‌ను అడిగి తెలుసుకొన్నారు. ప్రతి నిత్యం ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు. ఇన్‌పేషెంట్లు ఎంత మంది ఉంటున్నారు. ఔట్ పేషెంట్లు ఎంత మంది ఉంటున్నారు. వీరికి అవసరమైన మందులు అందిస్తున్నారా? లేదా అనే విషయాలను పరిశీలించారు. వైద్యశాల మొత్తం కలియతిరిగారు. వైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేవిధంగా చూడాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మేలైన వైద్యసేవలను అందించాలన్నారు. వైద్యశాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల గురించి వైద్యులను అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే వెంట మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, నాయకులు బండ్లమూడి బాబూరావు, చెన్నుపాటి భాస్కర్, ఆరె ప్రసాద్, గరిగంటి సాయిబాబు, గురు బాలు, షేక్ కరిముల్లా తదితరులున్నారు.



## కారంపూడి మండలంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర

**కారంపూడి, మార్చి 13 ప్రభాతవార్త:** కారంపూడి మండలంలోని పలు గ్రామాల్లో ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర



కార్యక్రమాలను నిర్వహించారు. కారంపూడిలోని ఎస్‌డబ్ల్యూసీపీ షెడ్డు వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ సభకు సర్పంచ్ బాణావత్ సరస్వతిబాయి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పల్నాడు జిల్లా నీటి యాజమాన్య ప్రాజెక్టు డైరెక్టర్ బూసిరెడ్డి, ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, ఈఓపీఆర్‌డీ కసిన్యానాయక్, గ్రామపెద్దలు బాలునాయక్, కటికల బాలకృష్ణ తదితరులు ప్రసంగించారు. గ్రామంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని నిషేధిస్తూ తీర్మానించారు. స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ రవికుమార్, మండల ప్రత్యేకాధికారి బూసిరెడ్డి, ఏపీఓ కోటిరెడ్డి, సీహెచ్ఓ మల్లయ్య, లాలూనాయక్, ఉపాధ్యాయులు సువర్ణరాజు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, బాలింతలకు పౌష్టికాహారం పంచారు. కూరగాయల మార్కెట్ సెంటర్లో, స్థానిక వీర్లదేవాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమాలను ఈఓపీఆర్‌డీ కసిన్యానాయక్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ సుబ్బారావు పర్యవేక్షించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్వచ్ఛతా కార్యక్రమాల్లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

**పెదకూరపాడు, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 7వ తరగతి విద్యార్థిని కె.దివ్యశ్రీ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. దివ్యశ్రీకి నరసరావుపేట శంకరభారతీపురం పాఠశాలలో జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో ఉపాధ్యాయులు, అధికారులు నగదు బహుమతిని, మెమోంటోను అందుకున్నారు. దివ్యశ్రీకి శిక్షణ అందించిన ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, రమేష్‌లను హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, ఛైర్మన్ పున్నారావులు అభినందించారు.



## పి4 సర్వే వేగవంతం చేయాలి : ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు ఆదేశించారు. సర్వే జరుగుతున్న తీరును శనివారం ఆయన కట్టెంపూడి గ్రామంలో పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సర్వేకి ప్రజలు కూడా సహకరించి సిబ్బంది అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. ఈ సర్వే ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజల అవసరాలను తీర్చేందుకే ప్రభుత్వం ఈ సర్వేను తీసుకొచ్చిందన్నారు. సర్వేపై ఎలాంటి అపోహలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఎంపిడిఓ వెంట ఈఓపిఆర్డీ కామరాజుగడ్డ సాయి మల్లికార్జునరావు, పంచాయితీ కార్యదర్శి సాయి నవీన్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట జంగా సుధారాణి తదితరులున్నారు.

## కె.జి.బి.వి.పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** మానసిక ఆరోగ్యం - బాలికల స్థిర అభివృద్ధికి మార్గం అనే అంశంపై కె.జి.బి.వి. పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాలోని 24 కె.జి.బి.వి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. కె.జి.బి.వి. సెక్రటరీ డి.దేవానందరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయినులే బాలికల తల్లిదండ్రులుగా పాత్ర పోషించాలన్నారు. బాలికలలో ఉండే మానసిక ఒత్తిడి నియంత్రణకు కౌన్సిలింగ్ చేయాలన్నారు. సోమవారం నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సిద్ధంగా ఉంచాలని, వారిపై ఒత్తిడి లేకుండా చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి టి.వి. సుబ్బారావు, జి.సి.డి.ఓ. రేవతి, కౌన్సిలర్స్ అశోక్, ప్రేమకుమార్, శాంతివర్ధన్, యూసఫ్, ఫణీంద్రకుమార్‌లు ఉన్నారు.



## ఓక్లాండ్ వార్షికోత్సవ వేడుకలు

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టణంలోని ఓక్లాండ్ పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డాక్టర్ చదలవాడ ఆదిత్య, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ రామినేని సుధీర్, ప్రముఖ కవి బి.మాధవరావు, ఓక్లాండ్ స్కూల్ ఛైర్మన్ కంకణంపాటి హనుమంతరావు, డాక్టర్ కంకణంపాటి భారతీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు చదువుకోవాలన్నారు. క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు.

## సాంకేతికతను రైతుల వద్దకు తీసుకెళ్ళాలి

### -డాక్టర్ చెరుకుపల్లి శ్రీనివాసరావు

**పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త:** పరిశోధనల్లో అభివృద్ధి అయిన సాంకేతికతను వ్యవహారికంగా రైతుల వద్దకు తీసుకెళ్ళాలని న్యూఢిల్లీ ఐకార్-ఐఏఆర్ఐ(ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్) డైరెక్టర్, వైస్ చాన్స్‌లర్ డాక్టర్ చెరుకుపల్లి శ్రీనివాసరావు అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం అకడమియా ఇండస్ట్రీ ఫార్మర్ పార్టనర్‌షిప్స్ కాన్‌క్లేవ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చెరుకుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగ్గ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, అకడెమియా ఇండస్ట్రీ ఫార్మర్ మధ్య సహకారాన్ని బలపరచాలన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి సాంకేతికత, పరిశోధన, పరిశ్రమలు, రైతుల మధ్య భాగస్వామ్యం కీలకమని అభిప్రాయపడ్డారు. పరిశ్రమలు తమ అవసరాలకు అకడెమిక్ సంస్థలకు తెలియజేస్తే, విద్యా సంస్థలు తగిన పరిశోధనలు చేపట్టి రైతులకు అవసరమైన పరిష్కారాలను అందించగలమని పేర్కొన్నారు. మరో అతిథి రైతు నేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ యడ్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి భాగస్వామ్య వేదిక రైతులకు నూతన మార్కెట్ అవకాశాలను కల్పించడంతోపాటు, అధునాతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచే అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ విజయగాథలను పంచుకుంటూ, పరిశ్రమలతో భాగస్వామ్యం వల్ల ఉత్పత్తి విలువ ఎలా పెరిగిందో వివరించారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆలపాటి సత్యనారాయణ, ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సీ. తారా సత్యవతి, రాజమండ్రి సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషు మాధవ్, పెదవేగిలోని ఐఐఓపీఆర్ డైరెక్టర్ డాక్టర్ కె.సురేష్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ ఛైర్మన్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, వీసి పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయంతం చేయాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్ళేందుకు కూటమి ప్రభుత్వం శక్తివంచన లేకుండా పని చేస్తోందని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని



ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ కార్యాలయం నుంచి ఐలాండ్ సెంటర్ వరకు భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెల మూడో శనివారం ఏదో ఒక థీముతో ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా ఈ శనివారం సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రజలు కూడా తమ వంతుగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా చెత్తా చెదారాలను కూడా కాలువల్లో, రోడ్లపై వేయకూడదన్నారు. స్వర్ణపురి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు చెప్పారు. దాతలు కూడా ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని ముందకు తీసుకెళ్ళాలన్నారు. కారుమూరి శివశంకరారావు ముందుకు వచ్చి జూట్ క్యారీ బాగులు ఉచిత పంపిణీ చేయించేదుకు రూ.5వేలు మునిసిపల్ కార్యాలయానికి ఈ కార్యక్రమ నిర్వహణకు అందజేయడం అభినందనీయ మన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు, కూటమి నాయకులు వడ్రాణం మార్కెండేయబాబు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, ఆకుల సాంబశివరావు, రోటరీక్లబ్ సభ్యులు బండారుపల్లి శ్రీనివాసరావు, యాసం వీరయ్య తదితరులున్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: ప్రజా సమస్యలు పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలంటే అధికారులు



స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం మున్సిపల్‌కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు, పట్టణంలో వివిద వార్డుల నుంచి వచ్చిన ప్రజలతోఎమ్మెల్యే ప్రత్తిపాటి నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కార దిశగా అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడారు. స్థానిక కౌన్సిలర్‌లు, అధికారులు పర్యటించి ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. శివారు కాలనీలకు కూడా త్రాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కుక్కలను పట్టి జనావాసాలకు దూరంగా పెట్టాలన్నారు. టిడ్కో ఇళ్ళ సముదాయంలో ప్రార్ధనా మందిరాలకు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, కమీషనర్ శ్రీహరి బాబు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, అమరారమాదేవి, మున్సిపల్ డి.ఈ.రహీమ్, మున్సిపల్‌కౌన్సిలర్‌లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపాన్ని అధిగమిద్దాం

**రెంటచింతల, మార్చి 15 ప్రభాతవార్త:** శరీరంగా ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు చాలా కీలకమని, పోషకాల సమతుల్యం లేకుంటే పలు అనారోగ్య సమస్యలు వెంటాడుతాయని



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రెంటచింతలలోని ఆంజనేయ మాన్యంలోని ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో అయోడిన్ సర్వేలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. అయోడిన్ లోపంతో బాధపడుతున్న తొమ్మిది మంది విద్యార్థులను గుర్తించి వారి శాంపుల్స్ ల్యాబ్‌కు పంపినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోడిన్ లోపంతో ఉత్పన్నమయ్యే దుష్పరిణామాలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. కీలక పోషకాల లేమితో అనారోగ్యానికి గురయ్యే వారికి మందులు, సప్లిమెంట్లతో లోపాలను సరిచేయవచ్చన్నారు. అయితే కేవలం మందులపైనే ఆధారపడకుండా మెరుగైన జీవనశైలి, ఆహారంతో పోషకాహార లేమిని అధిగమించవచ్చన్నారు. అయోడిన్ లోపం జీర్ణవ్యవస్థ నుంచి చర్మం వరకూ శరీర భాగాలు అన్నింటిని ప్రభావితం చేస్తుందన్నారు. జుట్టు ఊడిపోవడం, చర్మం పొడిబారడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. అయోడిన్ లోపంతో బాధపడేవారు గుడ్లు, పాలు, చికెన్, బీఫ్‌లివర్, అయోడైజ్డ్, టేబుల్ సాల్ట్ వంటి ఆహార పదార్థాలు తగినంతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, మౌనిక, మేరీ, ప్రశాంతి, మార్తమ్మ, సౌభాగ్యవతి, మహేష్‌బాబు, ఖాసింపా తదితర ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేపలు అమ్ముకొని జీవనం సాగిస్తున్న వారిపై దాడులు

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టణంలోని 23వ వార్డులో చేపలు అమ్ముకుంటూ 20 కుటుంబాల వారు నివసిస్తున్నారు. అదే వార్డుకు చెందిన హుస్సేన్ జానీ అనే మహిళ, వారి కుమారులు తరచూ వారిపై దుర్భాషలాడుతూ ఇబ్బంది కలిగిస్తున్నా రు. దీంతో పది కుటుంబాల వారు అక్కడి నుండి వేరొక ప్రాంతానికి తరలివెళ్ళేందుకు మెటీరియల్‌ను తరలిస్తున్నారు. ఈ సమయంలో లారీ అటుగా రావద్దంటూ లారీ డ్రైవర్‌ను అకారణంగా హుస్సేన్ జానీ, ఆమె కుమారులు దాడి చేశారు. చేపలను అమ్ముకోనివ్వమంటూ దౌర్జన్యం చేశారు. దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. సంఘం నాయకులు శివయ్య మాట్లాడుతూ చేపలు అమ్ముకొని జీవనం సాగించేవారిని తక్కువ చేసి దుర్భాషలాడటం సరికాదన్నారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



## కృష్ణవేణి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. వివరాలను శనివారం విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఫస్ట్‌సోర్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో బృంద చర్చ, టెక్నికల్ రౌండ్‌లలో మొత్తం 49 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థికి చదువుతో పాటు ఉద్యోగ కల్పన తమ ధ్యేయమన్నారు. అభినందన కార్యక్రమంలో అధ్యాపకులు యోగేశ్వరరావు, బాలకోటేశ్వరరావు, శివన్నారాయణ పాల్గొన్నారు.

## కెఎల్‌యులో కోడింగ్ టెక్నాలజీ పైన ఒకరోజు కార్యశాల

**తాడేపల్లి,మార్చి 15,ప్రభాతవార్త :** కెఎల్‌యు డీమ్డ్ యూనివర్సిటీలోస్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ ఆధ్వర్యంలో ప్రాంప్టో వెంచర్ క్లబ్ ద్వారా న్యూ సెమినార్ హాల్లో కోడింగ్ టెక్నాలజీపై ఒక రోజు కార్యశాలను విజయవంతంగా నిర్వహించారు. కార్యశాలకు ప్రముఖ కోడింగ్ నిపుణులు (యూట్యూబర్) సాయి శంకర కేశవానంద పండా (నాందేడ్,మహారాష్ట్ర) ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు కోడింగ్ టెక్నాలజీ పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ కోడింగ్ ప్రోగ్రామింగ్,పైథాన్,జావా సిప్లస్‌ప్లస్, జావాస్క్రిప్ట్ వంటి పలు రకాల కోడింగ్‌ల ప్రాముఖ్యత గురించి వివరించారు.ప్రాక్టికల్ సెషనలో విద్యార్థుల సందేహాలను నివృత్తిచేశారు,. టెక్నాలజి రంగంలో కొత్త అవకాశాలను వినియోగించుకోవడానికి ఈ కార్యక్రమం విద్యార్థులకు గొప్ప అవకాశం కల్పించిందని సాక్ డైరెక్టర్ సాయి విజయ్ అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోడింగ్ నైపుణ్యాలను మెరుగుపరిచి టెక్నాలజీ రంగంలో కొత్త అవకాశలు సృష్టించడమే ఈ కార్యశాల ప్రధాన లక్ష్యమన్నారు.కార్యక్రమాన్ని విజయవంతంగా జరపడానికి విశేషంగా సహకరించిన యూనివర్సిటీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలను కొనసాగిస్తామని క్లబ్ ఆర్గనైజర్ కృష్ణసాయి తెలిపారు.కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొపెసర్ బి.రాంబాబు సారథ్యం వహించారు.కార్యక్రమం నిర్వహించినందుకు వాలంటీర్లను వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ,ప్రొఫెసర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ కె.రాజశేఖరరావు,డాక్టర్ ఎన్.వెంకట్రామ్,డీన్ డాక్టర్ కెఆర్ఎస్‌ప్రసాద్,సాక్ డైరెక్టర్ సాయి విజయ్ తదితరులు అభినందించారు.




## సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ

**నరసరావుపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :** సిపిఐ ఆధ్వర్యంలో శనివారం పార్టీ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఇళ్ళ స్థలాలను డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏడాది కాలం అయిపోయిందని, ఇప్పటికీ పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదన్నారు. ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారని, అది జరగలేదన్నారు. సూపర్‌సిక్స్ హామీలలో ఏ ఒక్కటి ప్రజలకు అందలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. సిపిఐ నాయకులు మారుతీవరప్రసాద , షేక్.హుస్సేన్, కాసా రాంబాబు, ఉలవలపూడి రాము, వైదన వెంకట్, పవన్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, నాగరాజు, నాగమణి, రామారావు, బాబూరావు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ ప్రతిభా పారితోషకాలకు ఎంపికైన కెరిడ్జ్ విద్యార్థులు

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** కెరిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ ప్రతిభా పారితోషకాలను అందుకున్నారు. రేడియో, టీవీ ఛానల్స్‌లో ఆరు ఫారెన్ భాషలలో ప్రతిభ చూపి భారతదేశంలోనే తమ విద్యార్థులు గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. ఇండియాలో ఆరు విదేశీ భాషల్లో శిక్షణ ఇచ్చే ఏకైక స్కూల్ తమ పాఠశాల అన్నారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, టాలియన్, ఇంగ్లీష్, జపనీస్ వంటి భాషల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రసార భారతీ ద్వారా పారితోషకాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు ప్రిన్సిపాల్ బర్నబాస్, క్యాంపస్ ఇన్‌చార్జి కోట బాపూజీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్

**కారంపూడి, మార్చి 13 ప్రభాతవార్త:** పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కారంపూడి తహశీల్దారు వెంకటేశ్వరున్ల నాయక్ అన్నారు. కారంపూడి పట్టణంలో తహశీల్దారు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛదివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ప్రజలు తాము నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వీధులను శుభ్రంగా ఉంచాలని కోరారు. అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్ఐ వేముల శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అయోడిన్ లోపంపై అవగాహన సదస్సు

**కారంపూడి, మార్చి 13 ప్రభాతవార్త:** నేషనల్ అయోడిన్ డిఫిషియన్సీ డిజార్డర్స్ కార్యక్రమం సందర్భంగా స్థానిక మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు కారంపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి డా॥ ఎం.రమ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి అయోడిన్ లోపాన్ని గుర్తించారు. అయోడైజ్డ్ సాల్ట్ ప్యాకెట్లు వాడమని సూచించారు. అయోడిన్ లోపంతో వచ్చే సమస్యలు వివరించారు. గాయటర్, మానసిక వైకలనయం రాకుండా నివారించ వచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పుల్లమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు కె.మల్లయ్య, పీఎల్ మస్తాన్‌వలి, ఆరోగ్య సహాయకులు, జి.ఈశ్వరి, లాలునాయక్, వెంకటమణి, ఆశ కార్యకర్తలు, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బూసిరెడ్డి, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కారంపూడి, మార్చి 13 ప్రభాతవార్త: కారంపూడి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నయోమి తెలిపారు. ఈ నెల 17 నుంచి మే నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాగే ఆరో తరగతిలో ప్రవేశానికి ఈ నెలాఖరుకు గడువు ముగుస్తుందని తెలిపారు. వివరాలకు 9441422431 ఫోన్‌నంబర్లో సంప్రదించాలన్నారు.

## ప్రజల సహకారంతోనే స్వచ్ఛ చిలకలూరిపేట సాకారం అవుతుంది : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: ప్రజలు స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ చిలకలూరిపేట కార్యక్రమాన్ని తమ బాధ్యతగా భావించాలని ప్లాస్టిక్ వాడకాన్నితగ్గించాలని, తడి-పొడిచెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



అన్నారు. శనివారం పట్టణంలోని కళామందిర్ సెంటర్లో జరిగిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు.అనంతరం గాంధీ పార్క్ ఆవరణలో చెత్తను తొలగించడంతో పాటు, స్థానిక మార్కెట్లో తిరుగుతూ, వ్యర్ధాలను రోడ్లపై వేయడంవల్ల కలిగేఅనర్ధాలను వ్యాపారులు ప్రజలకు తెలియచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూరాష్ట్రంలో ప్లాస్టిక్ వాడకాన్ని దశలవారీగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించిందని,ఆ దిశగా పట్టణ మున్సిపల్,పోలీస్ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. స్వయంగా జూట్ క్యారీ బ్యాగులను పంపిణీ చేసిమరీ,ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్ధాలను ప్రత్తిపాటి ప్రజలకు తెలియచేశారు. ప్లాస్టిక్‌తో పాటు చెత్తను రోడ్లపై వేయకుండా ప్రజలు తమకు తాముగా ఆలోచించుకునేలావినూత్నంగా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. డ్వాక్రా, మెప్మా సిబ్బంది ప్రజలతో మాట్లాడి స్వచ్ఛ చిలకలూరిపేట లక్ష్యాలను వారికి వివరించాలన్నారు. ప్రజలు సహకరిస్తే రాష్ట్రంలోనే చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛాంధ్రలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. ఒకప్పుడు చిలకలూరిపేట మున్సిపాలిటీ రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలిచిందని, అప్పటి మున్సిపల్ కమీషనర్ ఉత్తమ కమీషనర్‌గా అవార్డు కూడా తీసుకున్నారనిఆ స్ఫూర్తితో ఇప్పుడున్న కమీషనర్ పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. పచ్చదనానికి కూడా మున్సిపల్ అధికారులు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డివైడర్ల మధ్యలో, రోడ్లపక్కన నాటిన మొక్కలు ఎండలకు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లు,డ్రైనేజ్‌ల్లో చెత్త లేకుండా చూడాలని, దోమల నివారణపై దృష్టిపెట్టాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారుల్ని ప్రత్తిపాటి ఆదేశించారు. కొన్ని చోట్ల మందుబాబులు వీధిదీపాలు పగలగొడుతున్నారనే ఫిర్యాదులు వచ్చాయని, వారిని గుర్తించి పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలోని ఖాళీస్థలాల్లో చెత్తవేయడం తమకే ఇబ్బంది అనేది ప్రజలు గుర్తించాలని, స్థలాల యజమానులతో మాట్లాడి మున్సిపల్ అధికారులు అవి శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు సక్రమంగా పాటించి పోలీస్‌వారికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. సూర్యాఘర్ పథకంలో భాగంగా ఇంటిపైన సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసే దిశగా ప్రజలు ఆలోచించాలనిసూర్యాఘర్ పథకం విధి-విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించి, లక్ష్యాలను సాధించే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు అర్బన్ సి.ఐ పి.రమేష్‌బాబు టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, పటాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్‌లు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, మార్చి 15,ప్రభాతవార్త: పొన్నూరు పట్టణాభివృద్ధే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. పట్టణంలోని తోటమ్మతల్లి దేవాలయం వద్ద మంచినీటి పైపు లైన్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం మురుగు కాలువలను పరిశీలించారు. కాలువల్లో పేరుకు పోయిన సిల్ట్‌ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి పైపులైన్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి మంచినీరు అందించాలని కోరారు. పట్టణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.



నూతనంగా నిర్మించాల్సిన కాలువల నిర్మాణం కూడా త్వరగా పూర్తి చేసేవిధంగా ముందుకు సాగాలన్నారు. అర్హులందరికీ టిడిఆర్ బాండ్లు పంపిణీ చేయాలన్నారు. రోడ్ల విస్తరణలో ఏ ఒక్కరూ అసంతృప్తిగా ఉండకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, పఠాన్ పిరోజ్‌ఖాన్ తదితరులున్నారు.

## ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా రోడ్ల విస్తరణ పనులు

### -కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్,మార్చి15,ప్రభాతవార్త : గుంటూరు నగరంలో రోజు రోజు కు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా రోడ్ల విస్తరణ పనులు నిర్వహించుటకు స్థానిక ప్రజలు సహాయ సహకారాలు అందించాలని నగర కమిషనర్ పులి



శ్రీనివాసులు ఐ.ఎ.యస్ ప్రజలను కోరారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరం నందు వసంతరాయపురం ప్రధాన రహదారి విస్తరణ పై మరియు నెహ్రు నగర్ ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి గృహాలు, స్థలాలు కోల్పోతున్న స్థానిక ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో రోజు రోజు కు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో శంకర్ విలాస్ ఆర్.ఓ.బి, ఇన్నర్ రింగ్ రోడ్డు ఆర్.ఓ.బి, శ్యామల నగర్ ఆర్.ఓ.బి, పేరేచర్ల ఓవర్ బ్రిడ్జ్, నందివెలుగు రోడ్డులో అసంపూర్తిగా నిర్మించిన ఓవర్ బ్రిడ్జ్ పనులు పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు, నిధులు మంజూరు చేయించారన్నారు. వసంతరాయపురం ప్రధాన రహదారిని డొంక రోడ్డు నుండి శారద కాలనీ ఆర్చి సెంటర్ వరకు, నెహ్రు నగర్ ప్రధాన రహదారిని నెహ్రు నగర్ రైల్వే గేటు నుండి సంజీవయ్య నగర్ రైల్వే గేటు వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డుగా విస్తరించ వలసి ఉందన్నారు. కావున సదరు ప్రాంతాలలో గృహాలు, స్థలాలు కోల్పోతున్న ప్రజలకు నిబంధనల ప్రకారం ప్రభావిత భవనాలు కోల్పోతే నగదు రూపంలో నష్టపరిహారం, స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ బాండులను అందజేయుట జరుగుతుందన్నారు. కావున స్థానిక ప్రజలుసదరు రోడ్లను విస్తరించుటకు సహకరించాలని కోరారు. అనంతరం సదరు రోడ్ల విస్తరణకు సంబంధించి ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను కమిషనర్ కి వివరించారు.సదరు సమావేశంలో డిప్యూటి కమీషనర్ సి.హెచ్ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్, ఎ.సి.పి మల్లిఖార్జున రావు, టి.పి.యస్ లక్ష్మణస్వామి, ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## కాసు మహేష్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి పరామర్శ



నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త : గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని శనివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఇటీవల రెండు రోజుల క్రితం మహేష్‌రెడ్డి కాలుజారి ఇంటిలో పడిపోయారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆయన నివాసానికి వెళ్ళి మహేష్‌రెడ్డిని పరామర్శించారు. తలపై జరిగిన గాయాన్ని డాక్టర్ గోపిరెడ్డి పరిశీలించారు. త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే విధంగా మాజీమంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డితో కొద్దిసేపు మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట మాజీ ఎంపిపి తన్నీరు శ్రీనివాసరావు, చిట్టిబాబు, పచ్చవ రవీంద్ర, వెంకట్రావు, శివారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

రొంపిచర్ల, మార్చి 15 ప్రభాతవార్త : మండలంలోని ఆరేపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది వైద్య పరీక్షలను నిర్వహించారు. జాతీయ అయోడిన్ లోపాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింహారెడ్డి విద్యార్థులను పరీక్షించారు. పాఠశాలలో 90 మంది విద్యార్థులకు జలుబు, దగ్గు, జ్వరం వంటి సాధారణ జబ్బులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. రోజువారీగా వినియోగించే ఉప్పు, అయోడిన్ లోపాల వలన కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. థైరాయిడ్ గ్రంథి వలన కలిగే ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి తిరునాళ్ళలో ఆయుష్ వైద్య శిబిరం



రాజుపాలెం, మార్చి 15 ప్రభాతవార్త : మండలంలోని దేవరంపాడులో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నందు ఆరోగ్యమేల మెగా ఆయుష్ వైద్య శిబిరాన్ని పద్మాజాతి ఆర్‌డిడి ఆదేశానుసారం శనివారం క్యాంప్ నిర్వహించారు. డాక్టర్ ఆర్.శ్రీనివాస్, స్వర్ణలత ఆధ్వర్యంలో దేవస్థానానికి వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు దీర్ఘకాలిక వ్యాధులకు ఉచితంగా మందులను అందజేశారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుబ్బారావు, ఈవో సురేష్, సిబ్బంది వెంకటరామయ్య, లక్ష్మీనారాయణ బాబు, యోగా టీచర్ హనుమంతరావు నాయక్, కోటేశ్వరమ్మ, నరసింహారావు, రమణ, లక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత



సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ సురేష్‌కుమార్ అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు 13వ వార్డులో ఉన్న విద్యాకేంద్రంలో శనివారం నోట్ పుస్తకాలు, నిఘంటువులను అందజేశారు. గన్నమనేని శ్రీనివాసరావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని పాఠశాల డైరెక్టర్ డి.వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు జి.వి.నారాయణలు తెలిపారు. ఈ కార క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి సంఘాల ఆధ్వర్యంలో కన్షీరాం జయంతి



సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త : బిసి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో సెంటర్‌లో శనివారం పులహరి భానూజీ నాయకత్వంలో కాన్షీరాం 91వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వ్యవస్థను అంతం చేయాలని నాయకులు ముందుకు నడిచారన్నారు. అణచివేతకు గురైనవారందరిని ఒక చోటకు ఆయన తీసుకురావడం జరిగిందన్నారు. ఓబిసిలకు 40 శాతం రిజర్వేషన్లు కావాలని ధర్నా చేశారన్నారు. తన జీవితం మొత్తం బహుజనుల కోసం ఆయన ఎంతో కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటూరు గోవిందు, చింకా అంకమ్మరావు, పోతుల ప్రకాష్‌రావు, జగన్నాథం, బొంతా కోటయ్య, నామాల అంజి, చింతపల్లి లాజర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి : సర్పంచ్ జగన్



రాజుపాలెం, మార్చి 15 ప్రభాతవార్త : విద్యార్థులు పెట్టుకున్న లక్ష్యాలను సాధించాలని గంగిరెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ ఏ.జగన్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు చైత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్నులు, ప్యాడ్స్‌ను అందజేశారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలన్నారు. ఏకాగ్రత ఎంతో అవసరమన్నారు. ఒత్తిడికి గురి కావద్దని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు 50 వినతులు

వెల్దుర్తి, మార్చి 15 ప్రభాతవార్త: వెల్దుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జూలకంటి నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి 50కు పైగా వినతులు అందాయి. రెవెన్యూ, భూకబ్జాలు, పింఛన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి అనేక సమస్యలపై ప్రజలు తమ అర్జీల ద్వారా ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని తక్షణమే విచారించి తగిన న్యాయం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మండు టెండలో మూగ జీవాలతో పోటీలు

### - అనుమతులు లేకుండా ఆటలు...లక్షల్లో చేతులు మారిన పందాలు



పెదకూరపాడు,మార్చి 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని గారపాడు గ్రామంలో గంగమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో శనివారం అనుమతులు లేకుండా గొర్రె పొట్టేళ్ళ



పందాలు బరులు కట్టి మరీ నిర్వహించారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. మండుటెండలో మూగ జీవాలను అతి క్రూరంగా హింసిస్తూ ఆటల పోటీల పేరుతో జంతువులను హింసించారని స్థానిక ప్రజలు, జంతు ప్రేమికులు తెలిపారు. పందాల పేరుతో వేలకొద్ది డబ్బులు పందాలు కాసి మూగజీవాలైన గొర్రె పోట్టేలతో సై కొట్టిస్తూ పెద్ద పెద్దగా కేకలు వేస్తూ బరిలో పందాలు నిర్వహించినట్లు స్థానిక ప్రజలు తెలిపారు. సరదా కాస్తా వ్యసనంగా మారి మూగజీవాలను అడ్డం పెట్టుకొని వ్యాపారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరారు. పదుల సంఖ్యలో గొర్రె పొట్టేళ్ళు, వందల సంఖ్యలో పందెం రాయుళ్ళు పాల్గొని మధాహ్నం నుంచి సాయంకాలం వరకు పందాలు నిర్వహించి నేత్రనందం పొందారని స్థానికులు అన్నారు. మూగజీవాలను హింసిస్తూ వాటిపై వేలకొద్దీ పందాలు కాస్తూ అవి కొట్టుకొని చస్తుంటే చూస్తూ ఆనందం పొందే పందెం రాయుళ్ళపై, నిర్వహించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు

### -కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్,మార్చి15,ప్రభాతవార్త : రాష్ట్రంలో తొలిసారిగా గుంటూరు నగరంలో వీధి వ్యాపారుల సౌలభ్యం, సంక్షేమం కోసం గ్రీన్ వెండింగ్ జోన్ ఏర్పాటు చేశామని, వీధి వ్యాపారులపై దోపిడీకి అడ్డుకట్ట వేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవితో కలిసి స్థానిక గుజ్జనగుండ్ల మహిళా పాలిటెక్నిక్ కళాశాల దగ్గర వీధి వ్యాపారుల వెడింగ్ జోన్ ప్రారంభించి, గుర్తింపు కార్డ్ లు అందించారు. ఈ



సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో వీధి వ్యాపారులు రోడ్లు, డ్రైన్ల మీద వ్యాపారాలు చేసుకోవడం వలన ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, అలాగే వారిని కొందరు అద్దెల పేరుతో దోపిడీ చేయడం గుర్తించామన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా వీధి వ్యాపారుల సంక్షేమం కోసం స్థానిక ఎంఎల్ఏ సహకారంతో గ్రీన్ వెండింగ్ జోన్ ఏర్పాటు చేశామన్నారు. తొలి విడతగా పాలిటెక్నిక్ కాలేజి వద్ద 56 మంది వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డ్ లు అందిచామని, దశాలవారీగా నగరంలో వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీధి వ్యాపారుల గుర్తింపులో ఎంఎల్ఏ సూచనలు, సలహాలు తీసుకొని, వాస్తవంగా వీధి వ్యాపారంపై జీవనం చేసే వారిని క్షేత్ర స్థాయిలో పరిశీలించామన్నారు. రానున్న కాలంలో వెండింగ్ జోన్లలో వీధి వ్యాపారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 2016 నుండి వెండింగ్ జోన్ల ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నా తొలిసారిగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో నగర కమిషనర్ కృషితో వెండింగ్ జోన్ ఏర్పాటు సాకారమయిందన్నారు. రోడ్ల విస్తరణ జరిగినప్పటికీ రోడ్ల ఆక్రమణ చేసి వ్యాపారాలు చేయడం, కొనుగోలు చేసే వారి వాహనాల వలన తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. వీధి వ్యాపారుల జీవనోపాధికి భంగం కల్గకుండా, ప్రజలకు అందుబాటులో ఉండేలా వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 2 వేల మంది వీధి వ్యాపారుల గుర్తింపు కార్డ్ ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వారిలో అర్హులైన వారిని గుర్తించడానికి జిఎంసి చర్యలు తీసుకుంటుందన్నారు. వెండింగ్ జోన్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని వినియోగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డ్ లు అందించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, కార్పొరేటర్లు మానం పద్మశ్రీ, ఈ.వరప్రసాద్, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఉపా సెల్ పిఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిశుభ్రత పై దృష్టి పెట్టాలి

పెదకాకాని,మార్చి15,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెదకాకాని గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో శనివారం పెదకాకాని



గ్రామంని ప్లాస్టిక్ నుంచి విముక్తి కల్పిద్దాంఅని పెదకాకాని గ్రామం పూర్వవీధుల్లో పెద్దఎత్తున ర్యాలీని నిర్వాహించి.కాకాని మెయిన్ సెంటర్లో మానవహారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామఉపసర్పంచ్ వలివేటి మురళికృష్ణ మాట్లాడుతూ ఈకాలుష్యాన్ని అరికట్టే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అదేశాల మేరకు పర్యావరణ పరిశుభ్రత పై దృష్టి పెట్టాంలాని అన్నారు. ఇళ్లల్లోనూ,వ్యాపార వాణిజ్యప్రాంతాల్లోనూ ప్రతిఒక్కరూ డస్ట్ బిన్‌లను వాడాలని తెలిపారు.అలాగే ఈ ప్లాస్టిక్ నియంత్రణను చేపట్టినప్పుడే స్వచ్ఛఆంధ్ర సాధ్యం అవుతుందాని అన్నారు.అలా ఉత్పత్తి అయిన చెత్తను ఒక ప్రణాళిక బద్దంగా డంపింగ్ యార్డ్‌లకు తరలించినప్పుడే మనం నిర్దేశించుకున్న లక్ష్యాలనుచేరుకోగలం అని అన్నారు.ఈకార్యక్రమంలో పెదకాకాని ఎం.పి.డి.ఓ శ్రీనువాసరావు, ఈ.వో.పి.ఆర్.డి. కె.శ్రీనివాసు, పెదకాకాని గ్రామసర్పంచ్ గోళ్ళ స్వరూపారాణి,వార్డు నెంబర్‌లు,ఆలపాటి ఉమామహేశ్వరరావు,మేడ కృష్ణ,డ్వాక్రా యానిమేటర్స్,ఆశావర్కర్స్,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని ప్రజలలోకి బలంగా తీసుకువెళ్ళాలి



కర్లపాలెం,మార్చి15,ప్రభాతవార్త: స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని అమలు చేసినప్పుడే స్వర్ణాంధ్ర కల సాకారం అవుతుందని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్ కార్యక్రమాన్ని ప్రజలలోకి బలంగా తీసుకెల్లగలిగినప్పుడే స్వర్ణాంధ్ర సాకారమవుతుందని తెలియ జేశారు. గ్రామాలలోని వీధులను శుభ్రపకోవటం తో పాటు ముఖ్యంగా విద్యార్దులు ఆడుకునే పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ కి సూచించారు. అనంతరం సచివాలయం సిబ్బందితో ప్రజలతో స్వచ్ఛత దివస్ ప్రతిజ్ఞ చేసి, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్రటరీ పి వేంకటేశ్వర రావు, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

బాపట్ల,మార్చి15,ప్రభాతవార్త: వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని,కల్తీ పదార్థాలకు దూరంగా విద్యార్థులుండాలని డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ కోరారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల కమిషన్ ఉత్తర్వుల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు జిల్లా పరిషత్ హైస్కూల్, వెదుళ్ళపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్,ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య ఛైర్మన్ మరియు జిల్లా వినియోగదారుల



సమాచార కేంద్రం కన్వీనర్ డి. ఇమ్మానియేలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతి వనరులను రక్షించాలని, ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదని, విద్యార్థులు రంగులు, రసాయనాలతో కూడిన కల్తీ పదార్థాలను తిని అనారోగ్యానికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించారు. తూనికలు కొలతల శాఖ నుండి రామ్ దాస్, కె. నాగేశ్వరరావు పాల్గొని, తూనికలు కొలతల గురించిన స్టాల్ ద్వారా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ డిపార్ట్ మెంట్ నుండి బ్రహ్మం ఆరోగ్యం పట్ల, వ్యవసాయ శాఖ నుండి లక్ష్మీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన అంశాలపై మాట్లాడారు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్, హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారావు, వినియోగదారుల సంఘాల నుండి కరిముల్లా, బాలాజీరెడ్డి, డిసిపిసి సభ్యులు కట్టా శ్రీనివాసరావు, ఎస్ డి మతీన్, స్కూలు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

బాపట్ల,మార్చి15,ప్రభాతవార్త: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ



ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్" కార్యక్రమం నిర్వహించారు.ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్" కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు, స్టేషన్ లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ మోలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్" కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వయంగా చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం రోజు "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీసులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో వారు విధులు నిర్వహించే పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాద కరంగా విధులు నిర్వహించవచ్చునన్నారు.

## వేణుగోపాలస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: పట్టణంలోని పురుషోత్తమపట్నంలో వేంచేసిఉన్న వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగిన స్వామి వారికళ్యాణమహోత్సవంలో మాజీమంత్రివర్యులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో సత్య నారాయణ,బత్తినేని శ్రీనివాసరావు, బ్రహ్మస్వాములు,గట్టినేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ ఫుడ్ ప్లాజాను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి15,ప్రభాతవార్త: పట్టణంలోరి కోటప్పకోండ రోడ్‌లో ఆర్కెస్ట్రా మస్తాన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తాజ్ ఫుడ్ ప్లాజా ఫ్యామిలీ రెస్టారెంట్‌ను శుక్రవారం రాత్రి మాజీమంత్రి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయననిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మస్తాన్, గట్టినేని రమేష్, అంకిరెడ్డి రమేష్‌నాయుడు, అమరామణికుమార్, ఇనగంటి జగదీష్,పిల్లికోటి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపిని పరామర్శించిన తెదేపా నాయకులు



రొంపిచర్ల, మార్చి 15 ప్రభాతవార్త : రొంపిచర్ల మండల మాజీ ఎంపిపి మొండితోక రామారావును శనివారం టిడిపి నాయకులు పరామర్శించారు. పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవిలు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రామారావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. మాజీ ఎంపిపి మొండితోక రామారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిని నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యంపరాల ఖాశిం, శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర జయప్రదానికి ప్రజలు భాగస్వామ్యం కావాలి

**బాపట్ల, మార్చి15,ప్రభాతవార్త:** స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలని, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర



ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, బాపట్ల జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు.శనివారం బాపట్ల సూర్యలంక బీచ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వర్ణ కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని ఆమె అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇందుకోసం అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేసే విషయంపై మహిళలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సేకరించిన తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. చెత్త సేకరించే సమయంలోనే వేర్వేరుగా చేసి తిరిగి వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 17 లక్షల మంది ప్రజలు ఉన్నారని, వీరి కొరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు భాగస్వాములయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పచ్చదనం పరిశుభ్రతా కార్యక్రమాల అమలులో ఇప్పటికీ కొంత వెనకబడి ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో సింగపూర్, లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి, శాసన సభ్యులు నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు, అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా అటవీ శాఖ అధికారి బీమయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్: ఎమ్మెల్యే జూలకంటి

వెల్దుర్తి, మార్చి 15 ప్రభాతవార్త: మాచర్ల నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని అధికారులతో సమీక్షించి సమస్యలను పరిష్కరించడానికే ప్రజా దర్బార్ ఏర్పాటు చేశామని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి పాల్గొని మాట్లాడారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కీలక వ్యాఖ్యలు చేశారు. గడచిన అయిదేళ్లలో యథేచ్ఛగా భూకబ్జాలు చేసి, చట్టాలను ఉల్లంఘించి, నిబంధనలకు తూట్లు పొడిచిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని ఆయన తేల్చి చెప్పారు. తాను నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు కబ్జాకోరులు రావద్దని, నిజమైన బాధితులు కోసమే ఈ ప్రజాదర్బార్ అని ఉద్ఘాటించారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడం, అధికారులకు ప్రజల పట్ల బాధ్యత పెంచడమే ప్రజాదర్బార్ లక్ష్యమని ఆయన చెప్పారు. మంచిపాలన అందించే దిశగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమంగా ఆస్తులు రాయించుకోవడం వంటి వాటిపై ప్రజా వినతులను స్వీకరించి, విచారణ అనంతరం బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# దుకాణాల్లో మునిసిపల్ అధికారుల తనిఖీ

**మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంగ పరిధిలో పలు దుకాణాల్లో పురపాలక సంఘ కమిషనర్ వేణుబాబు శనివారం తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ రహిత మాచర్లను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పురపాలకసంఘ సిబ్బందితో కలిసి గ్రూపులుగా విడిపోయి తనిఖీలు నిర్వహించారు. వాడిపడేసే ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, జూట్ బ్యాగులను వాడాలని సూచించారు.



# విద్య,వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

## -ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర,మార్చి 15 ప్రభాతవార్త:** అభివృద్ధి..సంక్షేమంతో పాటు విద్య..వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపర టీడీపీ కార్యాలయంలో కొల్లిపరకు చెందిన భీమవరపు ఆదిశేషమ్మకు రూ.2 లక్షల 7 వేల 799 లు,భీమవరపు చైతన్యకు రూ.37 వేల 378 లు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కులను ఆయన పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆలపాటి మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకోలేక పోతే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకోవటం జరుగుతుంద న్నారు.ఎన్టీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేదలను అన్నివిదాల ఆదుకున్నట్లు చెప్పారు.ఎన్టీఆర్ బాట



లోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా నిరంతరం పేద ప్రజల కోసం శ్రమిస్తున్నట్లు చెప్పారు.చంద్రబాబునాయుడు చరిత్ర కలిగిన వ్యక్తి అన్నారు.వృద్దాప్యంలో పేదలను ఆదుకోవటం కోసం రూ.200 నుంచి రూ.4 వేలు వరకు పెన్షన్ పెంచిన ఘనత చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు.గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు మౌళిక సదుపాయాలు కల్పించి రెండు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి పథంలో నడిపించినట్లు గుర్తు చేసారు.రైతులను ఆదుకరోవాలనే సంకల్పంతో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు.మంత్రి నారా లోకేష్ కూడా రాష్ట్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు భీమవరపు చిన రెడ్డి,దుగ్గిరాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నీటిసంఘ ఉపాధ్యక్షుడు ఆరిమండ శివనాగమల్లీశ్వరరెడ్డి,టీడీపీ నాయకులు గుడిబండి గోవర్ధనరెడ్డి,భీమవరపు లంక కోటిరెడ్డి,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం

## విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, మార్చి 15,ప్రభాతవార్త :** పారిశుధ్యం,పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని,ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజక వర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాం ధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్‌లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.పార్కులో చెత్తను శుభ్రం చేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

**-పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలోభాగంగా పారిశుద్ధ్య కార్మికులు ఎం.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు.అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఏ ఊరు,ఎక్కడ పనిచేస్తున్నా రని మంత్రి ప్రశ్నించగా తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని,15ఏళ్లనుండి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నా అని అతడు తెలిపారు.ఎంతమంది పిల్లలు,ఎక్కడచదువుతున్నారని అడగ్గా,తనకు ఇద్దరు పిల్లలున్నారని,అమ్మాయి 10వ తరగతి, అబ్బాయి 9వ తరగతి చదువుతున్నారని ఇద్దర్ని ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు.ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని,మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు.మంత్రి స్పందిస్తూ...ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి న ఉందని,మధ్యాహ్న భోజన పథకంలోనూ మెనూ కూడా మార్చామని ఈసందర్భంగా చెప్పారు.పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏ విధంగా ఉందని,చెత్తకుండీలు ఉన్నాయా అని అడగ్గా...చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించారు.ఏకో పార్కులో ఇంకాఇ ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా..ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్కుకు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు.పిల్లలు బాగా చదవాలని,వారు ఎదిగే లోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

**-స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి**

పారిశుద్ధ్య కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు.మంగళగిరిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు.మంగళగిరి ఏకో పార్కు బాగుందని,మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.కూటమి ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుంది. స్వచ్ఛతో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చి దిద్దుతాం.అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం.ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి.అప్పుడురోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు.ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం.ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం.మన ఆరోగ్యాన్నిమనమే కాపాడు కోవాలి,మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ,అండర్ వాటర్,గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి.చెరువుల అధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం.పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరి నెం.1 నిలబెడతామని అన్నారు.





# కబ్జాలు చేసిన ఏఒక్కరినీ వదిలిపెట్టం : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్త:** ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మాచర్ల ఎమ్మెల్యే



జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కీలక వ్యాఖ్యలు చేశారు. గడచిన అయిదేళ్లలో యథేచ్ఛగా కబ్జాలు చేసి, చట్టాలను ఉల్లంఘించి నిబంధనలకు తూట్లు పొడిచిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమన్నారు. తాను నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు కబ్జాకోరులు రావద్దని, బాధితుల కోసమే ప్రజాదర్బార్ అని ఉద్ఘాటించారు. మంచిపాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం ప్రజాదర్బార్‌ను నిర్వహిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, అక్రమంగా ఆస్తులు రాయించుకోవడం వంటి వాటిపై ప్రజా వినతులను స్వీకరించి, విచారణ అనంతరం బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు. గడచిన అయిదేళ్లలో పిన్నెల్లి కుంటుంబ, ఆయన అనుచరులు వేల ఎకరాలను కబ్జా చేశారని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**డ్వాక్రా సంఘాల్లో కుంభకోణాలు వెలికితీస్తాం**

మాచర్ల నియోజకవర్గం వ్యాప్తంగా డ్వాక్రా సంఘాల్లోని మహిళలను మోసం చేసి, వారికి తెలియకుండా బ్యాంకు నుంచి పొదుపు డబ్బులు కాజేసిన యానిమేటర్లపై, వారి వెనకున్న వైకాపా నేతలపై కేసులు నమోదు చేసి, విచారణ జరుపుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గడచిన అయిదేళ్లలో నియోజకవర్గ పరిధిలో డ్వాక్రా సంఘాల్లో జరిగిన అవినీతిపై అనేక ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని, వీటిపై శాఖాపరమైన విచారణ నిర్వహిస్తున్నామని చెప్పారు. మోసపోయిన డ్వాక్రా మహిళలకు కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

**కులాలను రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే తాటతీస్తాం**

కులాలను రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తే తాటతీస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేసి రాజకీయంగా లబ్ధి పొందేవారిని ఉపేక్షించమని చెప్పారు. 2024 ఎన్నికల్లో కూతా మతాలను రెచ్చగొట్టి పిన్నెల్లి బ్రదర్స్ నీచరాజకీయాలు చేశారని గుర్తు చేశారు. తాజాగా మాచర్ల పట్టణంలోని రెండు కులాల మధ్య జరిగిన గొడవను రాజకీయంగా ఉపయోగించుకోవాలని చూడటం దురదృష్టకరమన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర

గుంటూరు,మార్చి 15,ప్రభాతవార్త : వర్సిటీలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం చేశారు.వర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఇందులో భాగంగా సైన్స్ కళాశాల ఇంజనీరింగ ,ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాలల వాలంటీర్లు ఆయా కళాశాల పరిధిలో ఉన్న ప్లాస్టిక్‌ను తొలగించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్.వర్సిటీ స్వచ్ఛాంధ్ర-స్వరా్ణంధ్ర



మోడల్ ఆఫీసర్ ఆచార్య వి.దివ్యతేజోమూర్తి ,సైన్స్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ డి.శ్రీనివాసరావు,ఆర్కిటెక్చర్ కళాశాల ప్రో గ్రామ్ ఆఫీసర్ ఆచార్య కెవి నిరూపమ,ఇంజనీరింగ్ కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ లు డాక్టర్ వై సునీత,డాక్టర్ బి.సుమలత,డాక్టర్ సిహెచ్ రవికుమార్,డాక్టర్ సిహెచ్ ఉమాశంకర్,డాక్టర్ పి.యుగందర్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.వాలంటీర్లను ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి,ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,ఇన్‌చార్జీ ఓఎస్డీ ఆచార్య ఆర్‌విఎస్‌ఎస్‌ఎన్ రవికుమార్‌లు వాలంటీర్లను అభినందించారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కె.కోటేశ్వరరావు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 28వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,మార్చి 15,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శనివారం గాయత్రీ మహిళా సంగీత సన్మండలి రెండురోజులపాటు నిర్వహిస్తున్న 28వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం గాయత్రీ మహిళా సంగీత సన్మండలి గౌరవాధ్యక్షులు 100సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ అన్నవరపు రామస్వామికి,మృదంగ విద్వాంసులు పద్మశ్రీ పండిట్‌డాక్టర్ యెల్లా వెంకటేశ్వరరావు,సంగీత కళాసామ్రాట్ చిత్రవీణ విద్వాంసులు డాక్టర్ రవికిరణ్‌లకు




సన్మాన సభ జరిగింది.సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పి.విజయ,ప్రధాన కార్యదర్శి ఎం.వై.శేషురాణీల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు.ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి,మాధవపెద్ది మీనాక్షి,పాటిబండ లలితాదేవి,కార్యదర్శి ఎ.వి.మంగాదేవి,సహాయ కార్యదర్శి మాధవీ కృష్ణ,కోశాధికారి విజయలక్ష్మీ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# పకడ్బందీ చట్టాలతో వినియోగదారులకు రక్షణ కల్పించాలి

**గుంటూరు కల్చరల్, మార్చి 15,ప్రభాతవార్త :** వినియోగదార్ల హక్కులకు భంగమేర్పడుతున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వాలు పకడ్బందీ చట్టాలతో మోసాల నుంచి అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగినప్రపంచ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలోపాల్గొన్న వివిధ సంఘాల నేతలు.సంస్థ కార్యాలయంలోజరిగిన అంతర్జాతీయ వినియోగదార్ల దినోత్సవ కార్యక్రమానికి వినియోగదార్ల సంఘం నాయకులు కె.సాంబయ్య అధ్యక్షత వహించారు.కార్యక్రమంలోఅవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడాలన్నా వాణిజ్య వ్యవస్థలు నిలదొక్కుకోవాలన్నావినియోగదారుడలే కీలకమన్నారు.న్యాయవాది,వినియోగదారుల ఫోరం కన్వీనర్ ముప్పాళ్ల ప్రసాద్‌రావు మాట్లాడుతూ సురక్షితం కాని వస్తువుల పట్ల మార్కెట్ వ్యూహాల పట్ల,వినియోగదారుల్ని తప్పుదోవ పట్టిస్తూ మోసం చేసే ప్రకటనల వల్ల జాగరూకత వహించేలా వినియోగదారుల్ని అప్రమత్తం చేయాలన్నారు.కార్యక్రమంలో ఇంజనీర్ సదాశివమ్,సంస్థ సభ్యులు మల్లేశ్వరరావు,జనార్ధన్‌రావు తదితరులు ప్రసంగించారు.

# పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**మంగళగిరి, మార్చి 15,ప్రభాతవార్త :** ప్రజలందరూ కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ పెద్దవడ్లపూడి రూపకల్పన సాధ్యమవుతుందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ పేర్కొన్నారు. శనివారం మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో ప్రజలు విద్యార్థులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ చంద్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా అవగాహన లేకపోవడంతో కొందరు ఎక్కడపడితే అక్కడ చెత్తవేయడం అలవాటుగా మారిందని ఆ అలవాట్లను మార్చుకొని పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ఆయన



విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ వడ్లపూడి రూపకల్పనకు ఎంతో ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛ పెదవడ్లపూడి రూపకల్పనలో మనందరం భాగస్వామ్యం అవుదామని జవ్వాది కిరణ్ చంద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యేళ్ళ శివరామయ్య,మాదల రమేష్ బాబు,అన్నే చంద్ర శేఖర్, బోయపాటి రమేష్ , కటారి సాంబయ్య,మరియు సచివాలయం సిబ్బంది, ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబు తొలి ప్రమాణ స్వీకారానికి 47 ఏళ్ళు పూర్తి : కొమ్మాలపాటి

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా ప్రతినిధిగా 1978 మార్చి 15న తొలిసారిగా శాసనసభలో ప్రమాణ స్వీకారం చేశారని జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి సిఎం చంద్రబాబునాయుడు నిదర్శనమన్నారు. ఐటి రంగాన్ని తీసుకువచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. స్వర్ణాంధ్ర విజన్ - 2047 పేరుతో అహర్నిశలు చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగాలలో 33 శాతం స్థానికులకే ఇచ్చే కార్యక్రమాన్ని సిఎం చంద్రబాబు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 15 వేల మెగా వాట్ల విద్యుత్ సామర్థ్యం ప్లాంట్‌ను అమలు చేశారన్నారు. మహిళలకు డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రజలకు సమానంగా అందిస్తున్న గొప్ప నాయకుడు సిఎం చంద్రబాబునాయుడు అని కొమ్మాలపాటి శ్రీధర్ తెలియజేశారు.



# పట్టణంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో పాల్గొన్న కలెక్టర్

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుండి శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమ ర్యాలీని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రారంభించారు. కమిషనర్ ఎం.జశ్వంత్‌రావు అధ్యక్షత వహించారు. ఆర్డీవో మధులత, కార్యక్రమంలో పాల్గొన్నారు. రోటరీ, లయన్స్‌క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, స్వచ్ఛంధ సంస్థలు, డిగ్రీ కళాశాలల ఎన్‌సిసి,




ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ అరుణ్‌బాబు ఆవిష్కరించారు. అదే విధంగా చేతి సంచులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పట్టణంలో పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛాంధ - స్వర్ణాంధ్ర కార్యక్రమం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుందని కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు.

# ప్లాస్టిక్ వినియోగంపై విద్యార్థులకు అవగాహన

**మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్త:** స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని 8వ వార్డులోని ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లిస్టిక్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు కృషి చేస్తామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పట్టణంలోని 10వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు. 120 మైక్రాన్లలోపు సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పవన్‌కుమార్, జాఫర్, బోస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# లడ్డు నిల్వకు 30స్టీల్ ట్రేలు బహుకరణ

**పెదకాకాని, మార్చి15,ప్రభాతవార్త:** పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానమునకు మాచర్ల గ్రామమునకు చెందిన మాదాసు చిన్నసాంబశివరావు,ధ॥ సుబ్బలక్ష్మీ దంపతులు వారి పెద్దకుమారుడు శివక్రిష్ణ ధర్మపత్నిదేవిక,చిన్నకుమారుడు ప్రేమ్‌శంకర్ మనవళ్ళు అక్షయ్,వేదాంశ్ కుటుంబ సభ్యులతో కలిసి దేవస్థాన ప్రసాదపోటు నందు లడ్డు ప్రసాదముల తయారీ తర్వాత లడ్డు నిల్వచేయుటకు సుమారు రూ.2,25,000 లు విలువకలిగిన 30 స్టీల్ ట్రేలను శనివారము ఉదయం ఆలయ ఉపకమీషనర్



గోగినేని లీలాకుమార్ రి కార్యాలయము నందు అందజేసినారు.దాతలకు ప్రత్యేక దర్శనము,ఆలయ వేదపండితులు,అర్చకస్వాములచే వేదాశీర్వచనముచేయించి శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి లడ్డుప్రసాదము,చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు.ఆలయ అభివృద్ధికి,నిత్యఅన్నప్రసాదమునకు,గోశాల నిర్వహణకు దాతలుసహాయ సహకారములు అందిచవలసినదిగా ఆలయ కమీషనరు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

